స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 122 | ఆదివారం, సెప్టెంబర్ 20, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 122 | SUNDAY, SEPTEMBER 20, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


దశాబ్దం తర్వాత
ఆర్టీసీ కార్మిక సంఘాల
## ఎన్నికలు

• కార్మిక సంఘాల హక్కులను పునరుద్ధరించిన ప్రజాపాలన ప్రభుత్వం • మంత్రి పొన్నం ప్రభాకర్ • అక్టోబర్ 9న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలి

2

### వికసిత్ భారత్ లక్ష్య సాధనలో
# తెలంగాణ కీలక పాత్ర

• 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం • డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):

వికసిత్ భారత్–2047 లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో రాష్ట్ర వాటాను ప్రస్తుతం ఉన్న దాదాపు 5 శాతం నుంచి 10 శాతానికి పెంచే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో న్యూఢిల్లీలో శనివారం నిర్వహించిన 'వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ' సదస్సులో భట్టి విక్రమార్క ప్రసంగించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, ఆర్థిక నిపుణులు పాల్గొన్న ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా హాజరయ్యారు. దేశ అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించడంతో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం, ఉత్పాదకతను పెంచడం, అభివృద్ధి ఫలాలను ప్రతి పౌరుడికి, ప్రతి ప్రాంతానికి అందించడం ప్రధాన సవాళ్లని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రాలు సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

**రూ.17.82 లక్షల కోట్లకు రాష్ట్ర స్థూల ఉత్పత్తి**

2025–26లో తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుత ధరల ప్రకారం 10.7 శాతం వృద్ధి నమోదైందని, స్థిర ధరల ప్రకారం వాస్తవ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, జాతీయ సగటు రూ.2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలని వివరించారు. సేవల రంగం 13.5 శాతం, ద్వితీయ రంగం 9.4 శాతం వృద్ధిని సాధించాయని తెలిపారు. ప్రస్తుత వృద్ధి కొనసాగితే 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 1.21 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని అంచనాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుందని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వ మిగతా 2లో..




### పేదల ఆత్మగౌరవానికి
# పట్టాభిషేకం



• ప్రతి కుటుంబానికీ ఇల్లు ఉండాలి • ఇదే లక్ష్యంగా పని చేస్తున్నాం • వైసీపీ పాలనలో అన్నీ కుంభకోణాలే • పేదలకు ఇళ్లు కట్టకుండా రుషికొండపై • రాజభవనం నిర్మించుకున్నారు • కూటమికి ఓటేసి మంచి పని చేశారు • ఆ ఓటే మీకు ఆస్తి హక్కును తెచ్చిపెట్టింది • పరిశ్రమలతో అవకాశాలను ఇస్తాం.. • అందిపుచ్చుకొని యువత ఎదగాలి • విశ్వనగరంగా విశాఖను తీర్చిదిద్దుతా.. • పేదలకు పట్టాల పంపిణీలో సీఎం వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబరు 19 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ జాగా ఉండాలని, అందులో ఇల్లు కట్టుకొని శాశ్వత చిరునామా ఏర్పాటు చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. దీనికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విశాఖలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలు, కన్వేయన్స్ డీడ్లను ఆయన శనివారం పంపిణీ చేశారు. 11 మండలాల పరిధిలో 28,455 కుటుంబాలు సుమారు 19 లక్షల గజాల స్థలంలో ఈ ఇళ్లు నిర్మించుకున్నారు. శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభలో, వాటికి పట్టాలను సీఎం అందించారు. " 2024లో ఓటు కూటమికి వేసి మంచి పనిచేశారు. ఆ ఓటు మీకు ఆస్తిహక్కు ఇచ్చింది. తలరాతను మార్చింది. భయం స్థానే భరోసా ఇచ్చింది. మిగతా 2లో..



### జూరాల ఆయకట్టుకు
# వెంటనే సాగునీరు అందించాలి

• ప్రభుత్వం నిష్క్రియాపరత్వాన్ని వీడి నీటి విడుదలపై చర్యలు తీసుకోవాలి • కల్వకుర్తి, పాలమూరు పంపులను వెంటనే ప్రారంభించాలి: కెటిఆర్ డిమాండ్

2లో..



# జన్వాడ ఫాంహౌస్ కేటీఆర్‌దే

• రెవెన్యూ రికార్డుల్లో భార్య శైలిమ, అత్త శశిరేఖ పేర్లు • ఎలాంటి అనుమతులు లేకుండా నాలాపై నిర్మించారు • ఈడీ జప్తులో ఉన్న భూములను అక్రమంగా స్వాధీనంలోకి తెచ్చుకున్నారు • ఫాంహౌస్ పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతల బృందం పరిశీలన • ఫాంహౌస్ వద్దకు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు • ఇరు పార్టీల నాయకుల రాకతో ఉద్రిక్తం

రంగారెడ్డి, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):

జన్వాడలోని ఫాంహౌస్ ముమ్మాటికీ అక్రమ నిర్మాణమని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల బృందం ఆరోపించింది. ఎలాంటి అనుమతులు లేకుండా నాలాపై దీనిని నిర్మించారని తెలిపింది. ఈ నిర్మాణాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలంటూ హైడ్రాకు ఫిర్యాదు చేసింది. శనివారం జన్వాడ ఫాంహౌసను మిగతా 2లో..

### జీవో 118తో ఇళ్ల స్థలాల సమస్యలకు
# శాశ్వత పరిష్కారం

• సరూర్‌నగర్ స్టేడియంలో క్రమబద్ధీకరణ ధ్రువపత్రాల పంపిణీ • రెవెన్యూ సమస్యల పరిష్కారానికి త్వరలో సదస్సులు • మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):

ప్రజా పాలన ప్రభుత్వంలో భాగంగా రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నామని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో జీవో 118 కింద ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సరూర్‌నగర్ మిగతా 2లో..



### కనులపండువగా
# గరుడ సేవ

• గోవింద నామస్మరణతో మార్మోగిన సప్తగిరులు • 2 లక్షల మందికి పైగా స్వామి దర్శన భాగ్యం • ఉదయం మోహినీ రూపంలో మలయప్ప కటాక్షం

2లో..

# ఎర్రవల్లి రైతులకు నోటీసులు

• సర్వే నం.325లో భూమి ఉన్న రైతులు ఆధారాలతో రావాలని ఆదేశం.. • రేపటి నుంచి రైతుల వారీగా సర్వే • మూడో రోజూ సర్వే.. మ్యాప్ తయారీ • ఎర్రవల్లిలో తమ భూములున్నాయంటూ వెంకటాపూర్ రైతుల రాక • భూముల సర్వే నంబర్లను మార్చారు • సీఎం రేవంత్ ప్రకటనతో న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంది: రైతులు • అధికారులకు ఆధారాల అందజేత

గజ్వేల్/మర్కుక్, సెప్టెంబరు 19 (వార్త వేదిక సూర్య):

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లోని 388.05 ఎకరాల భూమికి సంబంధించి రికార్డుల్లో నమోదైన రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మర్కుక్ తహసీల్దార్ సరిత శనివారం 100 మంది రైతులకు ఈ నోటీసులిచ్చారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ అధికారులు వీటిని అందజేశారు. నోటీసు అందనివారు ఎవరైనా ఉంటే.. వారి ఇంట్లో అందజేస్తామని, లేదంటే గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో పెడతామని చెప్పారు. ఈ నెల 21 నుంచి రైతుల వారీగా సర్వే చేపడతామన్నారు. సర్వేకు ప్రతి రైతు తప్పనిసరిగా మిగతా 2లో..





# గ్రామీణ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

• శాఖల మధ్య సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలి • పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క • మల్లూరు ఆలయ అభివృద్ధి పనులపైనా సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):

గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గ్రామపంచాయతీ భవనాలు, గ్రామ సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సచివాలయంలో భవన నిర్మాణ పనుల పురోగతిపై మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 122 ఆదివారం 20 సెప్టెంబర్, 2026

## గ్రామీణ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ శృతి ఓఝా, పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ జగదీష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ భవన నిర్మాణ పనుల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రంలో 9,745 గ్రామ సమైక్య భవనాలు మంజూరు కాగా, ఇప్పటివరకు 534 భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మరో 6,141 భవనాల పనులు పురోగతిలో ఉన్నాయని, 3,070 భవనాల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కావాల్సి ఉందని వివరించారు. పనులు ప్రారంభం కాని భవనాలకు సంబంధించిన కారణాలను పరిశీలించి, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో 3,906 గ్రామపంచాయతీ భవనాలు మంజూరు కాగా, 444 భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన భవనాల పనులు కొనసాగుతున్నట్లు వివరించారు. గ్రామపంచాయతీ భవనాలు గ్రామీణ ప్రాంతాల పరిపాలనకు కీలకమైన మౌలిక వసతులని మంత్రి సీతక్క పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 2,313 అంగన్వాడీ భవనాలు మంజూరు కాగా, ఇప్పటివరకు 200 భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన 2,113 భవనాల పనులు కొనసాగుతున్నట్లు వివరించారు.

### ప్రతి నెలా నిర్మాణ పనుల సమీక్ష

నిధులు, స్థలాలు, అనుమతులు, సాంకేతిక అంశాల కారణంగా పనులు ఆలస్యం కాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిని ఇకపై ప్రతి నెలా సమీక్షిస్తానని తెలిపారు. మంజూరైన పనుల్లో పూర్తయినవి, పురోగతిలో ఉన్నవి, ప్రారంభం కానివి అనే వివరాలను ప్రతి సమీక్షలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా మంత్రి సమీక్షించారు. హ్యామ్ విధానంలో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను దసరాలోపు ప్రారంభించాలని ఆదేశించారు. ప్యాకేజీల వారీగా పనుల పురోగతి, కాంట్రాక్ట్ సంస్థల సన్నద్ధత, అవసరమైన ఏర్పాట్లను పరిశీలించాలని అధికారులకు సూచించారు. మంజూరైన పనులు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వేగంగా అమలు కావాలని స్పష్టం చేశారు.



## దశాబ్దం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

దాదాపు దశాబ్దం తర్వాత తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరగనున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అక్టోబర్ 9న జరిగే ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులందరూ స్వచ్ఛందంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కాలరాసిన ఆర్టీసీ కార్మిక సంఘాల హక్కులను ప్రజాపాలన ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని మంత్రి అన్నారు. చివరిసారిగా 2016 జూలై 19న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరిగాయని, ఆ తర్వాత ఎన్నికలకు అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించాయని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. అయితే గత ప్రభుత్వం కార్మిక సంఘాల హక్కులను అణచివేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం గుర్తింపు ప్రక్రియను కొనసాగించకుండా కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి హక్కులను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, కార్మికుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం పట్ల ఆర్టీసీ కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోందని మంత్రి పేర్కొన్నారు. గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై తదుపరి ప్రక్రియను ప్రారంభిస్తామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన గుర్తింపు సంఘం ప్రతినిధులను అధికారుల కమిటీలో భాగస్వాములను చేస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో విలీనం అనంతరం ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా, తెలంగాణలో కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా సమగ్ర ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. యూనియన్ గుర్తింపు ఎన్నికలు, విలీనం అంశాలపై కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి నిర్ణయాలు తీసుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

రుణాలపైనే ఆధారపడే విధానాన్ని క్రమంగా మార్చాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సార్వభౌమ నిధుల నుంచి పెట్టుబడులను సమీకరించి ప్రభుత్వ వనరులను వ్యూహాత్మకంగా వినియోగించే విధానం వైపు తెలంగాణ అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రైవేట్ పెట్టుబడిదారుల నష్టభయాన్ని తగ్గించడం, సాధ్యాసాధ్యాల మధ్య నిధుల అంతరాన్ని పూడ్చడం, పెట్టుబడులకు విశ్వాసం కల్పించడం వంటి అంశాల్లో ప్రభుత్వ నిధులు కీలకంగా ఉంటాయని వివరించారు. ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యాలు, హరిత బాండ్లు, మిశ్రమ ఆర్థిక వనరుల సమీకరణ విధానాలను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.

### సమతుల్య అభివృద్ధికి 'క్యూర్–ప్యూర్–రేర్'

అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సమతుల్యంగా సాగేందుకు 'క్యూర్–ప్యూర్–రేర్' విధానాన్ని రూపొందించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

– క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్): గ్రేటర్ హైదరాబాద్ కేంద్రంగా అత్యున్నత సేవలు, కృత్రిమ మేధ, ప్రపంచస్థాయి సామర్థ్య కేంద్రాలు, ఆర్థిక సాంకేతికత, జీవశాస్త్ర పరిశ్రమలు, జ్ఞాన ఆధారిత రంగాలకు కేంద్రంగా అభివృద్ధి.

– ప్యూర్ (పెరి అర్బన్ రీజియన్): ప్రధాన రవాణా మార్గాల వెంట పారిశ్రామిక, తయారీ రంగాల విస్తరణ.

– రేర్ (రూరల్ అగ్రికల్చరల్ అండ్ రిసోర్స్ ఎకానమీ): వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికత, ఆహార శుద్ధి పరిశ్రమల సమూహాలు, శీతల గిడ్డంగుల వ్యవస్థల ద్వారా గ్రామీణ ఉత్పత్తిదారులను అధిక ఆదాయం అందించే మార్కెట్లతో అనుసంధానం.

### 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ

30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో తొలి నికర సున్నా ఉద్గారాలు, కృత్రిమ మేధ ఆధారిత హరిత మహానగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాలు, స్వచ్ఛ సాంకేతిక పార్కులు, పర్యావరణహిత నివాస ప్రాంతాలను ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలను అనుసంధానించే కీలక మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ప్రాంతీయ రింగ్ రోడ్డు ప్రధానమైనదని పేర్కొన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి మౌలిక వసతులు, పెట్టుబడులతో పాటు మానవ వనరులు కీలకమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ యువతే రాష్ట్రానికి అతిపెద్ద బలమన్నారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్థిక వృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా సామాజిక భద్రత, అందుబాటులో వైద్యం, నాణ్యమైన గృహ వసతి, మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాలకు మద్దతు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్నది రాష్ట్రానికే పరిమితమైన లక్ష్యం కాదని, 2047 నాటికి సుసంపన్నమైన, స్వావలంబనతో కూడిన వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణ భాగస్వామ్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసం బదులు వికాసం ఇచ్చింది. నిరాశను పోగొట్టి ఆశలు కల్పించింది'' అని తెలిపారు. ఇది పేదలకు పట్టాల పంపిణీయే కాదు...వారి ఆత్మగౌరవానికి పట్టాభిషేకం అని సీఎం వ్యాఖ్యానించారు. ''ప్రజలకు కూడు..గూడు..గుడ్డ అనేది టీడీపీ సృష్టికర్త ఎన్‌టీఆర్ ఆశయం. దానినే స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళుతున్నాం.'' అని పేర్కొన్నారు. 'మీ భూమి–మీ హక్కు' కార్యక్రమం ద్వారా భూసమస్యలు పరిష్కరిస్తున్నామని, వివిధ జిల్లాల్లో 12 వేల కుటుంబాలకు క్రమబద్ధీకరణ పట్టాలు ఇచ్చామని తెలిపారు. విశాఖలో మరో పది వేల మందిని గుర్తించామని, పంచ గ్రామాల్లో 12,149 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ''అది దేవదాయ శాఖ భూమి. కోర్టులో వివాదం ఉంది. అది కూడా పరిష్కరించి మొత్తం మరో 22 వేల మందికి పట్టాలు ఇస్తాం. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పుడే కలెక్టర్‌కు ఆదేశిస్తున్నా. గత ప్రభుత్వం పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేసి ఇచ్చింది. ఇప్పుడు మేం రాజముద్ర వేసి ఇస్తున్నాం. అదే తేడా.'' అని వ్యాఖ్యానించింది. ఇప్పటికే 5.5 లక్షల మందికి ఇళ్లు కట్టించి ఇచ్చామని, మరో 5.52 లక్షల మందికి ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రానికి 91 ప్రాజెక్టుల ద్వారా 5,37,761 కోట్ల పెట్టుబడులు తెచ్చామని, వాటి ద్వారా మూడు లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. ''గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడికక్కడ 145 లక్షల టన్నుల చెత్త నిల్వ చేసి వెళ్లిపోయింది. అదంతా తొలగించి, వ్యర్థాల నుంచి సంపద సృష్టిస్తున్నాం. ఈ ఏడాది ఎల్‌నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా అంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది 50 శాతమే వర్షం కురిసింది. ఇలాంటి సమస్యలను నేను ముందే ఊహించి, పోలవరం ఎడమ కాలువను పూర్తి చేసి విశాఖకు నీరు తెచ్చే విధంగా ప్రణాళిక అమలు చేశాను. ఎన్ని టీఎంసీలు కావాలన్నా విశాఖకు తెస్తాం. ఇక్కడి నుంచి గోదావరిని వంశధారకు అనుసంధానం చేస్తాం.'' రాష్ట్రంలో 2019–2024 పరిపాలన ఒక పీడ కల. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు. నాటి పాలనలో అన్నీ కుంభకోణాలే. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ చేశారు. ఉత్తరాంధ్రాలో భూములు చెరబట్టారు. భూముల రీసర్వే పేరుతో సమస్యలు సృష్టించారు. పేదలకు ఇళ్లు కట్టకుండా వారి కోసం రుషికొండపై రాజభవనం నిర్మించుకున్నారు. దానిని ఏమి చేయాలో ఇప్పుడు అర్థం కావడం లేదు. మోదీ, పవన్ కల్యాణ్, నేను అధికారంలో ఉండగా అవినీతి జరగనివ్వబోం. 2047 నాటికి వికసిత్ భారత్‌లో ఏపీని నంబర్‌వన్‌గా నిలుపుతాం.'' అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# జన్వాడ ఫాంహౌస్ కేటీఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించేందుకు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రత్యేక బస్సులో హైదరాబాద్ నుంచి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫాంహౌస్ తనదేనని, ఇక్కడికి వస్తే కేసులు పెడతానని అంటున్న ప్రద్‌పరెడ్డి ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టారని ప్రశ్నించారు. ప్రైవేటు భూముల్లోకి రావాలనే ఉద్దేశం తమకు లేదని, అయితే కేసీఆర్ కుటుంబం అధికార దుర్వినియోగానికి పాల్పడిన తీరును ప్రజలకు చూపించేందుకే వచ్చామని అన్నారు. సూర్యాపేటలో కమ్యూనిస్టు మాజీ ఎమ్మెల్యే కుటుంబం ఇటీవల ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకుందని, కేసీఆర్ కుటుంబం మాత్రం భూ దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. ప్రద్‌పరెడ్డి గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డిని డ్రోన్ ఎగురవేసినందుకు కేసు పెట్టి టెర్రరిస్టులా జైలుకు పంపారని తెలిపారు. అప్పుడు ఈ ఫాంహౌసలో నాటి మంత్రి కేటీఆర్ ఉంటున్నారని ప్రద్‌పరెడ్డే స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. అంతేకాకుండా.. జన్వాడ భూములు సత్యం రామలింగరాజు బినామీ కంపెనీ శతభిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుమీద ఉన్నాయని చెప్పారు. అయితే సత్యం కుంభకోణం బయటపడిన తర్వాత..సత్యం ఆస్తులతోపాటు శతభిష కంపెనీ ఆస్తులు, ఆ కంపెనీకి చెందిన 6లక్షల షేర్లపై ఈడీ, ఐటీ శాఖలు నిషేధం విధించాయని పేర్కొన్నారు. కానీ, ఐటీ ట్రిబ్యునల్‌లో కేసులుండగానే భూములను బదలాయించారన్నారని ఆరోపించారు. జన్వాడలోని సర్వే నంబర్లు 301, 311, 313లోని భూములను కేటీఆర్ బాల్యమిత్రుడికి చెందిన డీఎన్‌బీ కంపెనీకి బదిలీ చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. డి.రాజేశ్ అనే వ్యక్తి సత్యం రామలింగరాజు కుమారుడికి సన్నిహితుడని, అతని పేరిట ఉన్న కంపెనీకి బదిలీ చేశారని అన్నారు. ఈడీ, ఐటీ కేసుల్లో ఉన్న 13 ఎకరాలను ఎలా? ఎందుకు? రిలీజ్ చేశారనేది బయటపడాలన్నారు. ప్రద్‌పరెడ్డికి ఈ భూమి ఎలా బదిలీ అయిందో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలన్నారు. భూమి బదిలీపై ఈడీ, ఐటీ శాఖలు హైకోర్టుకు ఎందుకు వెళ్లలేదని పశ్నించారు. ఇది ముమ్మాటికీ కేటీఆర్‌కు చెందిన ఫాంహౌసేనని, ప్రద్‌పరెడ్డి కేటీఆర్ బినామీ అని అన్నారు. ఐటీ, ట్రిబ్యునల్ కోర్టులో ఉన్న 13 ఎకరాల భూముల బదిలీ ఎలా జరిగిందన్నారు. ఇందులో ప్రద్‌పరెడ్డి పేరిట 4 ఎకరాలు ఉండగా, కేటీఆర్ భార్య శైలిమ పేరిట 3.02 ఎకరాలు, కేటీఆర్ అత్త శశిరేఖ పేరిట 4 ఎకరాల భూమి ఉందని తెలిపారు. లీజ్ అగ్రిమెంట్ ఉంటే ఆ పత్రాలను ఎందుకు చూపడం లేదని నిలదీశారు. జీవో 111 పరిధిలో ఫిరంగి నాలాను ఆక్రమించి భారీ కాంక్రీట్ భవనాన్ని అక్రమంగా నిర్మించారని అన్నారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్..అక్రమంగా నిర్మించినఫాంహౌసలో ఎలా ఉన్నారని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ ఎవరి పేరిట ఉందో స్పష్టత లేదని, దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఎంపీ మల్లు రవి అన్నారు. ఇక్కడ ఉన్న భూముల రికార్డులు, యాజమాన్య వివరాలు, భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడమే తమ పర్యటన ఉద్దేశమని పేర్కొన్నారు. జన్వాడ ఫాంహసను కేటీఆర్ లీజుకు తీసుకున్నట్లు చెబుతున్నప్పటికీ.. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం ఆ లీజు ఒప్పందంపై అనుమానాలు ఉన్నాయని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు జన్వాడ నుంచే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఆయన ఫోన్ చేసి మాట్లాడారు. ''జన్వాడ ఫాంహౌసకు సంబంధించి నోటీసులు ఇచ్చారు కదా? ఆ నోటీసులకు సమాధానం వచ్చిందా? తరువాత ఏం చర్యలు తీసుకున్నారు?''అని చామల ప్రశ్నించారు. ఈ మేరకు రంగనాథ్ సమాధానమిస్తూ.. జన్వాడలోని సర్వే నంబర్ 311/7లో ఉన్న భవనం, ఫాంహౌస్ వివాదానికి సంబంధించి ఈ ఏడాది జూలై 15న ప్రద్‌పరెడ్డి అనే వ్యక్తికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ప్రద్‌పరెడ్డి నాలుగు వారాల గడువు కోరారని, కానీ..ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని చెప్పారు. గూగుల్ మ్యాప్‌లు, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లను పరిశీలిస్తే.. ఫాంహౌస్ కింద నుంచి ఫిరంగి నాలా వెళ్తున్నట్లు తేలిందని వెల్లడించారు. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో కలిసి జాయింట్ సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, అవినీతి సొమ్ముతో కేటీఆరే జన్వాడ ఫాంహసను నిర్మించుకున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. ఈ భూముల్లో రూ.300 కోట్ల స్కామ్ జరిగిందని, అన్ని విషయాలూ త్వరలోనే బయటికి వస్తాయన్నారు.

### ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత

కాంగ్రెస్ నేతల రాకతో జన్వాడ ఫాంహౌస్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేతలు జన్వాడ ఫాంహౌస్ వద్దకు వస్తున్నట్లు తెలిసి స్థానిక బీఆర్‌ఎస్ నేతలు కూడా అక్కడికి చేరుకున్నారు. దీంతో ఫాంహౌస్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నేతల బృందాన్ని అడ్డుకునేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రయత్నించగా.. పోలీసులు వారిని పక్కకు నెట్టేశారు. కాగా, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ప్రద్‌పరెడ్డి ఫాంహౌస్ వద్దకు దౌర్జన్యానికి వచ్చారని ఆయన అడ్వకేట్ రాజేశ్వరరావు ఆరోపించారు.

# జీవో 118తో ఇళ్ల స్థలాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రెవెన్యూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు క్రమబద్ధీకరణ ధ్రువపత్రాలు అందించడం ద్వారా స్థలాలపై శాశ్వత హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రులు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను వ్యవహరిస్తున్నానని, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు కోదాడ పర్యటనలో ఉండటంతో తాము కార్యక్రమంలో భాగస్వాములయ్యామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జీవో 118 నిబంధనల కింద క్రమబద్ధీకరణ పట్టాలు పొందుతున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా విఘ్నాలు తొలగిపోయినట్లుగా, లబ్ధిదారులు తమ ఇళ్ల స్థలాలకు శాశ్వత యజమానులుగా మారే అవకాశం లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధ్రువపత్రాలు అందిస్తున్నామని తెలిపారు.

### త్వరలో రెవెన్యూ సదస్సులు

రాష్ట్రవ్యాప్తంగా చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రులు వెల్లడించారు. భూమికి, మనిషికి ఉన్న సంబంధాన్ని దృష్టిలో ఉంచుకుని భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత చిక్కులను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రెవెన్యూ సమస్యలను గుర్తించి, అర్హులైన వారికి ధ్రువపత్రాలు అందించే ప్రక్రియను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నగరంలో పెరుగుతున్న కొత్త కాలనీలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఇప్పటికే నగరంలో 370 కొత్త రూట్లలో బస్సు సర్వీసులు నడుపుతున్నామని చెప్పారు. కొత్త కాలనీలకు బస్సులు అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులకు సమిష్టిగా వినతులు అందించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. జీవో 118 కింద క్రమబద్ధీకరణ ధ్రువపత్రాలు పొందుతున్న లబ్ధిదారులకు మంత్రులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## జూరాల ఆయకట్టుకు వెంటనే సాగునీరు అందించాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):

జూరాల ఆయకట్టుకు వెంటనే సాగునీరు అందించాలని, కల్వకుర్తి, పాలమూరు పంపులను తక్షణమే ప్రారంభించాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. కృష్ణా నదిలో పాలమూరు జిల్లా కు న్యాయబద్ధంగా రావాల్సిన నీటి వాటాను ప్రభుత్వం వెంట నే అందించాలని కోరింది. నీటి విషయంలో ప్రభుత్వం నిర్ల క్ష్యాన్ని కొనసాగిస్తే ప్రజా ఉద్యమానికి దిగుతామని హెచ్చరిం చింది. కృష్ణా నదిలో నీరు దిగువకు ప్రవహిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా గుడ్లప్పగించి చూస్తోందని బీఆ ర్‌ఎస్ నేతలు విమర్శించారు. పాలమూరు జిల్లాకు రావాల్సిన నీటి వాటాను సాధించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని జూరాల ఆయ కట్టుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావం పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని రూ.20 వేల కోట్ల ప్యాకేజీ కోరారని పేర్కొన్న బీఆర్‌ఎస్ నేతలు, రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా విషయంలోనూ ప్రభుత్వం కేంద్రంతో సమర్థంగా చర్చించాలని సూచించారు. నీటి విషయంలో నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని, అవసరమైతే తీవ్రస్థాయిలో పోరా టం చేస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఏదైనా తప్పు జరిగిందని భావిస్తే చర్యలు తీసుకునే అధికారం కూడా ప్రభుత్వానికే ఉందని బీఆర్‌ఎస్ నేతలు అన్నారు. తమ హయాంలో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం భావిస్తే వాటిని ఆధారాలతో ప్రజల ముందు పెట్టాలని, చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి ఎవరూ అడ్డుపడరని స్పష్టం చేశారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

శాసనసభ సభ్యుల అనర్హత విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. ఒకరికి వర్తించిన నిబంధనలను మిగతా సభ్యులకు కూడా సమానంగా వర్తింపజేయాలని కోరింది. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఎమ్మెల్యేతో రాజీనామా చేయించి, ప్రజా తీర్పును కోరాలని సవాల్ విసిరింది. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజల మద్దతు కలిగిన ప్రభుత్వమైతే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం చూపాలని పేర్కొంది. గతంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జరిగిన ఫి రాయింపులపై కాంగ్రెస్ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేశారని గుర్తు చేసింది. శాసనసభ పక్షం విలీనం రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే జరిగిందని తాము గతంలో చెప్పామని, అయితే స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టిన నేపథ్యంలో మిగతా సభ్యుల విషయంలోనూ అదే నిబంధనను అమలు చే యాలని డిమాండ్ చేసింది. ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యే లతోనూ రాజీనామాలు చేయించి ఎన్నికలకు రావాలని కాంగ్రెస్ నేతలకు బీఆర్‌ఎస్ సూటి సవాల్ విసిరింది. ప్రజల తీర్పును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరింది. హాజరై.. తమకు ఆ భూమి ఎలా వచ్చిందన్న విషయాన్ని ఆధా రాలతో వివరించాలని, భూమి హద్దులను సర్వే అధికారులకు తెలపాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మరోవైపు శనివారం మూడో రోజూ ఎర్రవల్లిలో అధికారులు సర్వే కొనసాగించారు. సర్వే నంబర్ 325లోని 388.05 ఎకరాల భూమికి శాటిలైట్ (డీజీపీఎస్) ద్వారా బౌండరీ సర్వేను శుక్రవారమే పూర్తిచే యగా.. అక్కడక్కడా మిగిలిపోయిన భూమికి శనివారం ఉద యం 8 గంటల నుంచి కోఆర్డినేట్స్ సేకరించి పూర్తి చేశారు. ఇప్పటికే ఈ సర్వే నంబర్‌కు సంబంధించిన మ్యాప్‌ను జిల్లా సర్వే శాఖ ఏడీ సుదర్శన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో రూ పొందిస్తున్నారు. ఈ బౌండరీ మ్యాప్‌ను పాత మ్యాప్‌తో అన్వ యించిన అనంతరం రైతుల వారీగా సర్వే చేపట్టనున్నారు. గతంలో రైతులకు భూమి ఎలా సంక్రమించిందన్న ఆధారాల తో ప్రస్తుతం వారికి ఉన్న భూమిని సరిపోల్చనున్నారు. ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేసిన అనంతరం రైతువారీగా సబ్‌డివిజన్ చేయనున్నారు.



## కనులపండువగా గరుడ సేవ

తిరుమల, సెప్టెంబరు 19(వార్త వేదిక సూర్య):

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన శనివారం విశిష్టమైన గరుడ వాహన సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంలోని రంగనాయక మండపంలో మలయప్ప స్వామికి పట్టుపీతాంబరాలు, వజ్ర, స్వర్ణాభరణాలను అలంకరించారు. విశేష సమర్పణ తర్వాత మంగళవాయిద్యాల మధ్య వాహన మండపానికి చేరుకున్న స్వామివారిని గరుడుడిపై అధిష్ఠింపజేసి సాయంత్రం 6.25 గంటలకు వాహన సేవను ప్రారంభించారు. వాహన మండపం తెర తీయగానే భక్తుల గోవింద నామస్మరణలతో సప్తగిరులు మార్మోగాయి. నాలుగు మాడవీధుల్లో నెమ్మదిగా స్వామిని ఊరేగిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు, కళాబృందాల ప్రదర్శనలతో బ్రహ్మాండనాయకుడి గరుడోత్సవం కనులపండువగా సాగింది. గోవింద నామస్మరణలు, కర్పూర హారతులతో భక్తకోటి నీరాజనాలు పలికారు. బ్రహ్మోత్సవాల తొలి నాలుగు రోజుల్లో చాలా సాధారణంగా కనిపించిన మాడవీధులు శనివారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. తమిళులకు ఎంతో పవిత్ర మాసమైన పెరటాశి తొలివారం కూడా కావడంతో గరుడోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు భారీగానే వచ్చారు. సాయంత్రానికి మాడవీధుల్లోని గ్యాలరీలన్నీ దాదాపు 1.80 లక్షల మందితో నిండిపోయాయి. రీఫిల్లింగ్, మాడవీధుల్లో కార్నర్ పాయింట్ల నుంచి అనుమతించి అదనంగా మరో 20 వేల నుంచి 30వేల మందికి దర్శనం కల్పించారు. మరోవైపు ఆలయంలోని మూలవిరాట్టు దర్శనానికీ భక్తులు క్యూకట్టారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని షెడ్లు నిండిపోయి, శిలాతోరణం సర్కిల్ వరకు క్యూలైన్ వ్యాపించింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర తదితరులు వాహన మండపంలో స్వామిని దర్శించుకున్నారు. కాగా, శనివారం ఉదయం శ్రీవారు మోహినీ అవతారంలో భక్తకోటికి దర్శనమిచ్చారు. అతిలోకసుందరి అలంకారంలో మలయప్పస్వామి సర్వాలంకార భూషితుడై శ్రీకృష్ణస్వామి సరసన తిరువీధుల్లో ఊరేగారు. ఆలయంలోని రంగనాయక మండపంలోనే మోహినీ అవతారం అలంకరణ చేపట్టారు. నాచ్చియార్ తిరుకోళంగా పిలిచే బంగారు చిలుకను చేతపట్టుకుని, శ్రీవిల్లిపుత్తూరు మాలలను ధరించి, శ్వేత వస్త్రధారణతో దంతపల్లకిలో వినూత్న భంగిమలో మలయప్ప ఆశీనులయ్యారు.



రంగారెడ్డి

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ఏర్పాట్లు చేయాలి

**- పల్లె చెరువు, పత్తికుంట చెరువులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ) :** వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల ఇంచార్జ్ కోలన్ సుభాష్ రెడ్డి సూచించారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి పల్లె చెరువు, పత్తికుంట చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల నాయకులతో కలిసి నిమజ్జనం కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. పల్లె చెరువులో నిమజ్జనానికి తగిన స్థాయిలో ఏర్పాట్లు కనిపించడం లేదని సుభాష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేయాల్సి ఉండగా, ప్రస్తుతం ఏర్పాటు చేసిన నిమజ్జన కొలను పరిమితంగా ఉందని పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, అయితే సరైన ఏర్పాట్లు లేకపోతే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిమజ్జనానికి ముందుగానే చెరువుల్లోని గుర్రపు డెక్కను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేవారని, అవసరమైన సంఖ్యలో భారీ క్రేన్లు, గజ ఈతగాళ్లు, పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచేవారని తెలిపారు. అదేవిధంగా భక్తుల కోసం తాగునీటి సౌకర్యం, వైద్య సిబ్బంది, విగ్రహాలు సురక్షితంగా నిమజ్జనం చేసే విధంగా నీటి కొలనులను ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు.



## గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 19(వార్త వేదిక సూర్య)** గణేష్ నవరాత్రుల మహోత్సవం సందర్భంగా రాచమల్ల కృష్ణమూర్తి క్రాంతి ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు, బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ నరేందర్, గోలి జనార్ధన్, మల్లేష్, ఒగ్గు శ్రీధర్, హరినాథ్, సీనియర్ జర్నలిస్ట్ మహేష్ని లక్ష్మయ్య, పెండం సంతోష్, ప్రసాద్, శ్రీనివాస్, పుప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు

**బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 19(వార్త వేదిక సూర్య)**



జై గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ పూజా వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..యువత సభ్యులు పెద్ద సంఖ్యలో ఐకమత్యంతో పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తి, స్నేహభావం, ఐక్యతను చాటుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన జై గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వి. రాము, వి. చందు, టి. మహేష్, టి. రాజశేఖర్, వి. రామకృష్ణ, టి. రాజేష్, టి. సతీష్, పి. శివతేజ, ఎస్. తారక్, వి. సాయి నిఖిల్, వి. శివకుమార్, పి. లలిత్, పి. అఖిల్, వి. అశోక్, టి. సాయి హర్ష, హర్ష వర్ధన్, జి. లింగం, డి. సర్వజీత్, ఎం. సురేష్, ఎం. శ్రీకాంత్, ఎం. శంకు, ఎస్. శివకుమార్, రాజు రాపత్రి, ఎస్. వెంకటేష్, వి. ప్రణీత్, వి. రిత్విక్, కార్తిక్, టి. హర్ష వర్ధన్, టి. శ్రీయాన్ష్, టి. మోక్షిత్, టి. తేజాన్ష్, వి. లక్షిత్, టి. దేవాన్ష్, అమృత్, పి. వరుణ్ తేజ్, ఎం. సాయి, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులా మారిన దుర్గానగర్..

**పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు!**

**వర్షం వస్తే చాలు నరకప్రాయంగా మారిన కాలనీవాసుల జీవితాలు**

**ఇళ్ల ముందే మోకాళ్ల లోతు నిలిచిన వరద నీరు.. గడప దాటలేని పరిస్థితి**

**ఏళ్ల తరబడి నానాయాతన పడుతున్నా స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ) :** మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్‌లో వర్షం కురిస్తే చాలు.. కాలనీ వాసులకు కష్టాలు మొదలవు తున్నాయి. టీఆర్‌జీ హాస్పిటల్ వెనుక వైపు ఇళ్ల ముందు భారీగా వరదనీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి, బయట నుంచి ఇళ్లలోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క రోజు సమస్య కాదు.. నెల రోజుల సమస్య కాదు.. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి! వర్షం వచ్చిన ప్రతిసారి వరదనీటితో అవస్థలు పడుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను అధికారులు కళ్లారా చూసి కూడా స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల సమస్య పరిష్కరించడమే అధికారుల బాధ్యత.. ప్రజల గోడు వినడమే ప్రజాప్రతినిధుల కర్తవ్యం. ఇకనైనా నిద్రావస్థ వీడి దుర్గా నగర్‌లో పర్యటించి వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కోసం ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేయాలి? అధికారులు వెంటనే స్పందించకపోతే జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టి తమ నిరసనను తెలియజేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఇబ్బందులకు ముగింపు పలికి, దుర్గా నగర్‌కు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# చిన్నారుల్లో భద్రతా స్ఫూర్తి



**- అగ్నిప్రమాదాలపై అవగాహన.. అత్యవసర సేవలపై ప్రత్యక్ష అనుభవం**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ) :** చిన్నతనంలో నేర్చుకున్న భద్రతా పాఠాలు జీవితాంతం ఉపయోగపడతాయనే ఉద్దేశంతో లిటిల్ కడిల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ చిన్నారులకు వినూత్న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నార్సింగి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని నెక్నంపూర్ డివిజన్ పుప్పలగూడ బాలాజీ నగర్‌లో ఉన్న పాఠశాల విద్యార్థులు విద్యా విషయక క్షేత్ర పర్యటనలో భాగంగా లంగర్ హౌస్ అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది సమాజ రక్షణలో నిర్వహిస్తున్న కీలక పాత్రను చిన్నారులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అగ్నిప్రమాదాలు సంభవించి నప్పుడు ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది చేపట్టే సాహసోపేత చర్యలను అధికారులు చిన్నారులకు సులభమైన రీతిలో వివరించారు. ఫైర్ ఇంజిన్ పనితీరు, అత్యవసర సమయాల్లో స్పందించే విధానం, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా నియమాలను చిన్నారులకు ఎంతో ఓపికగా వివరించారు. పిల్లలతో ఆప్యాయంగా మెలుగుతూ వారికి అవగాహన కల్పించడంతో చిన్నారుల్లో ఉత్సాహం, ఆసక్తి మరింత పెరిగింది. "అప్రమత్తతే తొలి రక్షణ.. అవగాహనే ప్రాణ రక్షణకు ఆయుధం" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు అందించారు. పుస్తకాల్లో చదివే విషయాలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకునే అవకాశం కల్పించడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత, భద్రతపై చైతన్యం పెంపొందుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. చిన్నారులకు ఆప్యాయంగా అవగాహన కల్పించిన లంగర్ హౌస్ ఫైర్ స్టేషన్ అధికారి సంతోష్ కుమార్, సిబ్బంది మహేష్, తాహిర్ అలీ ఖాన్, కోమల్, కమలేశ, విజయ్, రవి తదితరులకు పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత సక్సేనా, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి క్షేత్ర పర్యటనలు చిన్నారుల్లో కేవలం విద్యా జ్ఞానాన్నే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా, బాధ్యతగా వ్యవహరించే స్ఫూర్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# ఆరోగ్యవంతమైన తరం కోసం పోషకాహారమే పునాది

**శివరాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషకాల వారోత్సవాలు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ) :** ఆరోగ్యమే మహాభాగ్యం.. ఆరోగ్యవంతమైన సమాజ మే బలమైన భవిష్యత్తుకు పునాది అనే సందేశంతో శివరాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాల వారోత్సవాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్లు పద్మజ, కోమల్ ముఖ్య అతిథులుగా హాజరై పోషకాహారం ప్రతి కుటుంబ జీవితంలో ఎంతటి కీలక పాత్ర పోషిస్తుందో వివరించారు. ముఖ్యంగా చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. గర్భిణులు, బాలింతలు కూడా సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని సూచించారు. "ఈరోజు పిల్లలకు అందించే మంచి ఆహారమే రేపటి ఆరోగ్యకరమైన తరానికి పెట్టుబడి" అనే స్ఫూర్తి దాయక సందేశంతో తల్లిదండ్రుల్లో అవగాహన పెంచారు. ఇంటి నుంచే పోషకాహార అలవాట్లు ప్రారంభిస్తే చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగి సమాజానికి బలమైన పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయశ్రీ, రత్న, సంగీత, సుమిత్ర, కల్పన, సహాయకురాలు సుశీలతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు. పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పద్యాల తోరణంలో విద్యార్థుల ప్రతిభ



**రాజేంద్రనగర్ మండల స్థాయిలో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ) :** రాజేంద్రనగర్ మండలంలో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక, ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పద్యాల తోరణం' విద్యా సంవత్సరం 2026--27 మండల స్థాయి పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సెప్టెంబర్ 19న నిర్వహించిన పోటీల్లో వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు సాధించారు. 6వ తరగతి విభాగంలో బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శివలీల ప్రథమ బహుమతి, మైలార్దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షబానా ద్వితీయ బహుమతి సాధించారు.

7వ తరగతిలో పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వరుణ్ లేనై ప్రథమ బహుమతి, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హేమ ద్వితీయ బహుమతి పొందారు. 8వ తరగతిలో మైలార్దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నిషా ప్రియ ప్రథమ బహుమతి సాధించారు. 9వ తరగతిలో అర్చన ప్రథమ బహుమతి సాధించగా, మైలార్దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ద్వితీయ బహుమతి సాధించారు. 10వ తరగతిలో మైలార్దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పవిత్ర ప్రథమ బహుమతిసాధించారు. తెలుగు భాష, పద్య సాహిత్యంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను నిర్వాహకులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మాతృభాషపై మరింత అభిమానం పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



## లక్ష్మీగూడాలో ఘనంగా వినాయక పూజలు, అన్నదానం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ) :** లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కంటికింపుగా, భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. కాలనీ అధ్యక్షులు ఆడికే రాజు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కాలనీవాసులు విశేష సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు మరియు హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా కాలనీవాసులకు, భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీ సంక్షేమానికి, ఐక్యతకు ఇలాంటి వేడుకలు ఎంతగానో తోడ్పడతాయని అధ్యక్షులు ఆడికే రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీ మహిళలు, యువకులు మరియు పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో ఘనంగా రాధాష్టమి వేడుకలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ) :**



అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయంలో రాధాష్టమి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. రాధారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. ఉదయం మంగళహారతితో వేడుకలు ప్రారంభ మయ్యాయి. అనంతరం గురుపూజ, శృంగార దర్శన హారతి నిర్వహించగా, శ్రీమతి రాధారాణి లీలలు, ఆధ్యాత్మిక విశిష్టతపై ప్రత్యేక ప్రవచనం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు రాధారాణికి మహా అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. మధ్యాహ్నం రాజభోగ హారతి అనంతరం భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేశారు. రాధాష్టమి వేడుకలకు సుమారు 10 వేల మంది భక్తులు, సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉండటంతో ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు మహాప్రసాదం అందించేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## క్రీడలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ.. ఆత్మవిశ్వాసం : భూక్య శీను నాయక్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య ) :**



70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో టోర్నమెంట్ కమ్ సెలక్షన్ పోటీలు శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ పోటీల్లో సుమారు 125 జట్లు, 1,200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలో పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు భూక్య శీను నాయక్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. మండల ఇన్చార్జి కే. గాంగ్య నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు బాలస్వామి రెడ్డి, రంగారెడ్డి, జ్యోతి, ఉపాధ్యాయ సంఘ నాయకులు సుదర్శన, జనార్ధన్ చారి, వెంకటయ్యతో పాటు ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రకాష్, వెంకట్, తరుణ్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్



**మంథని, సెప్టెంబర్ -19 ( వార్త వేదిక సూర్య )** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహిం చేందుకు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంట రిరాజు , ఎల్లంకి వంశీధర్, సిఐ బుద్దె స్వామి, ఎస్ఐ సందీప్ లతో కలసి గోదావరి నది వద్ద ఏర్పాట్లు,గణేష్ నిమజ్జన మార్గం, నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా నిమజ్జన మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్, పోలీస్, విద్యుత్, రెవిన్యూ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జన మార్గంలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణేష్ నిమజ్జన కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల రమేష్, లైశెట్టి రాజు, గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ చైర్మన్ వంగల తిరుమలేష్, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 122
ఆదివారం
20 సెప్టెంబర్ 2026

# పుస్తక జ్ఞానానికి క్షేత్ర అనుభవం... విద్యార్థుల విజ్ఞాన యాత్ర

మంథని, సెప్టెంబర్ -19 ( వార్త వేదిక సూర్య )

మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన ఒకరోజు క్షేత్ర పర్యటన విజ్ఞానదాయకంగా సాగింది. ముత్తారం మండలంలోని సందరెల్లి కాకతీయుల కాలం నాటి దేవాలయాలు, తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ప్రాంతాలను విద్యార్థులు సందర్శించి చారిత్రక, శాస్త్రీయ, పారిశ్రామిక అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సందరెల్లి ప్రాంతంలోని కాకతీయుల కాలం నాటి రెండు దేవాలయాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కాకతీయుల కాలం నాటి చారిత్రక వారసత్వం, ఆనాటి జీవన విధానం, నిర్మాణ శైలి, దేవాలయాల ప్రత్యేకతలను వివరించారు. ఆలయాల కుడ్యాలపై కనిపించే శిల్పకళా నైపుణ్యం, విగ్రహాల తయారీ విధానం, మానేరు నది ఒడ్డున భారీ దేవాలయాల నిర్మాణానికి దారితీసిన ఆనాటి చారిత్రక, రాజకీయ పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందరెల్లి పరిసర ప్రాంతాల్లోని చాళుక్యుల కాలం నాటి నాగశిలలు, కాకతీయుల అనంతర కాలానికి చెందిన రాతి విగ్రహాలను కూడా విద్యార్థులు పరిశీలించారు. వాటి చారిత్రక ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. పుస్తకాల్లో చదివిన చారిత్రక అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం లభించడంతో విద్యార్థుల్లో చరిత్రపై ఆసక్తి మరింత పెరిగింది.





అనంతరం తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ప్రాంతాన్ని విద్యార్థులు సందర్శించారు. బొగ్గు దేశీయ పారిశ్రామిక ప్రగతికి అందిస్తున్న సేవలు, బొగ్గు వెలికితీతలో అనుసరించే వివిధ పద్ధతులు, ఓపెన్ కాస్ట్ విధానం, దాని వెనుక ఉన్న సాంకేతిక అంశాలను విద్యార్థులకు వివరించారు. బొగ్గు వెలికితీత ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా పారిశ్రామిక రంగంపై విద్యార్థులకు అవగాహన ఏర్పడింది. క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవం లభిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని పెంపొందించడంతో పాటు చారిత్రక, శాస్త్రీయ, పారిశ్రామిక అంశాలపై అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా విద్యార్థులు వాటిని మరింత సులభంగా అర్థం చేసుకోగలుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులతో కలిసి క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో పాఠశాల ఉపాధ్యాయులు సువార్త, పద్మజ, మమత, గియాజుద్దీన్, శ్రీలత, శ్రీవాణి, సహేందర్, రాజు, అమన్ పాల్గొన్నారు.



# నల్లగొండ



## ఏసీపీ మడత రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన గౌతమేశ్వరాలయ చైర్మన్ గుండా రాజులి

మంథని,సెప్టెంబర్-19 (వార్త వేదిక సూర్య )

ఏసీపీ మడత రమేష్ ను శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు శనివారం ఏసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా నూతనంగా గుండా రాజు నియమకమైన సందర్భంగా ఏసిపి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ గౌతమేశ్వర గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతగా ఏసీపీ మడత రమేష్ ను శాలువాతో సన్మానించారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

### - పోలేపల్లి సైదులు కమిటీకి ?10,000/- విరాళం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య ):-



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ తమ ఆధ్యాత్మిక, సామాజిక దృక్పథాన్ని చాటుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా పోలేపల్లి సైదులు గణేష్ కమిటీ సభ్యులను కలసి, మండప నిర్వహణ మరియు వేడుకల కోసం ?10,000/- ఆర్థిక విరాళాన్ని నగదు రూపంలో అందించారు.

ఈ సందర్భంగా నేనావత్ కిషన్ నాయక్ గారు మాట్లాడుతూ --- "గణేష్ నవరాత్రి ఉత్సవాలు గ్రామంలో, నియోజకవర్గంలో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు చేకూర్చాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నాను. యువత ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములై సమాజంలో ఐక్యతను పెంపొందించడం అభినందనీయం" అని పేర్కొన్నారు.

అనంతరం, పోలేపల్లి సైదులు కమిటీ సభ్యులు కిషన్ నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి, ఆయనను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామీణ యువత ఇతరులు పాల్గొన్నారు

## జీవన మైథిలి కి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న రామావత్ రమేష్ నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ):-




గుడిపల్లి మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన ఆదాసు మురళి - శ్రీదేవి దంపతుల కూతురి జీవన మైథిలి పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించి చిన్నారి మైథిలి బాగా చదువుకొని గొప్పసాయికి ఎదగాలని ఆయురారోగ్యాలతో సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు

# వరి సాగులో నీటి సమర్థ వినియోగంతో అధిక దిగుబడులు సాధించాలి

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్ -19 ( వార్త వేదిక సూర్య )

వరి సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ నీటిని సమర్థవంతంగా వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రైతులకు సూచించారు. ?పెద్దపల్లి పట్టణ పరిధిలోని రంగంపల్లి వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో సా �‌ఢ రీప్ క్లైమేటెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి వరహాలు రైతుల అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సమర్థ వినియోగ పద్ధతులను (ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్) అనుసరించిన రైతులకు ఎకరాకు రూ.500 చొప్పున ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాంప్రదాయ సాగు విధానాల నుంచి ఆధునిక సాంకేతిక పద్ధతుల వైపు మారాల్సిన అవసరం ఉందన్నారు. వరి సాగులో అవసరమైన సమయంలో మాత్రమే నీటిని అందించడం ద్వారా నీటి వృథాను తగ్గించడమే కాకుండా పంట దిగుబడులను మెరుగుపరచవచ్చని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల పరిధిలో రైతులను ఆధునిక వరి సాగు పద్ధతుల వైపు ప్రోత్సహించేందుకు సా ఢ రీప్ క్లైమేటెక్ సంస్థ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి విజయవంతమైన రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్, యువ జనతా ఫౌండేషన్ అధ్యక్షుడు బుద్ధార్తి నవీన్ పటేల్ మాట్లాడుతూ, రైతులకు ప్రయోజనం చేకూర్చే ఇలాంటి మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. సా ఢ రీప్ క్లైమేటెక్ సంస్థ ద్వారా ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా, సుమారు రూ.20 లక్షలకు పైగా ప్రోత్సహకాలను అందజేయడం అభినందనీయమన్నారు.





ఈ పద్ధతి ద్వారా రైతులకు పంట దిగుబడి పెరగడమే కాకుండా అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని పేర్కొన్నారు. ?ఇలాంటి ఆధునిక సాగు అవగాహన కార్యక్రమాలను జిల్లాలోని కొన్ని గ్రామాలకే పరిమితం చేయకుండా తమ మంథని ప్రాంతంలోనూ విస్తృతంగా నిర్వహించాలని సంస్థ ప్రతినిధులను కోరారు. రైతు బలపడితేనే గ్రామం, జిల్లా బలపడతాయని, రైతు అభివృద్ధి చెందితేనే దేశం సర్వోతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీ కంఠయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీనాథ్, డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (పెద్దపల్లి), తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్, ఎంఏఓ నాగార్జున పాల్గొన్నారు. అలాగే సా ఢ రీప్ క్లైమేటెక్ తరఫున సీఓఓ ఎన్. మురళీధర్, డైరెక్టర్ డి. దివ్యా రెడ్డి, ఆపరేషన్స్ మేనేజర్ సీహెచ్. వెంకట రమణ, ఎన్‌బీఎస్ హెడ్ పృథ్వీరామ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. స్వప్నతో పాటు సంస్థ బృందం, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలునాయక్ చొరవతో పందిరిగుండుతండాకు తాగునీరు



దేవరకొండ సెప్టెంబర్ 19 ( వార్తా వేదిక సూర్య

నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం పందిరిగుండుతండా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వెంటనే స్పందించారు. విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగానే ఇరిగేషన్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు

ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు పందిరిగుండుతండాకు చేరుకుని సమీపంలోని పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి మొండి కట్టల చెరువులో ఏర్పాటు చేసిన బావిలోకి నీటిని తరలించారు. అనంతరం అక్కడి నుంచి బోర్ల సహాయంతో తండాలకు నీటిని సరఫరా చేశారు. దీంతో పందిరిగుండుతండా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామస్తులకు తాగునీరు అందుబాటులోకి వచ్చింది.

తాగునీటి సమస్యను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి అధికారులను రంగంలోకి దించి సమస్యను పరిష్కరించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు: సర్పంచ్, గ్రామస్తులు

పందిరిగుండుతండా సర్పంచ్, గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ తమ తాగునీటి సమస్యను ఎమ్మెల్యే బాలునాయక్ దృష్టికి రాగానే ఆయన వెంటనే స్పందించారని తెలిపారు. అధికారులను నేరుగా తమ తండాకు పంపించి తాగునీరు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

తమ గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే బాలునాయక్ తక్షణమే చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. సమస్యను త్వరగా పరిష్కరించి తాగునీరు





అందించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమస్య పునరావృతం కాకుండా చర్యలు అధికారులు

సంబంధిత అధికారులు మాట్లాడుతూ పందిరిగుండుతండాలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల మధ్య సమన్వయంతో నీటి సరఫరాను కొనసాగిస్తామని పేర్కొన్నారు

ఇకపై తాగునీటి సమస్య పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని అధికారులు తెలిపారు





## కుటుంబంలో ప్రేమానురాగాలు- పరస్పర అవగాహన ఎంతో ముఖ్యం

పెద్దపల్లి, సెప్టెంబర్ -19 ( వార్త వేదిక సూర్య )

బయట ఎన్నో సమస్యలతో సతమతమవుతూ, ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక ఒత్తిళ్లతో అలసిపోయి ఇంటికి వచ్చే భర్తకు ఇల్లు ప్రశాంతతను ఇచ్చే ప్రదేశంగా ఉండాలి. రోజంతా ఎదురైన కష్టాలను మరిచిపోయేలా భార్య ప్రేమగా పలకరిస్తూ, ఆప్యాయంగా మాట్లాడితే భర్తకు ఎంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. భార్యాభర్తల మధ్య చిన్నచిన్న విషయాలే పెద్ద గొడవలకు దారితీయకుండా పరస్పరం ఒకరి పరిస్థితిని మరొకరు అర్థం చేసుకోవాలి. భర్త బయట ఎంతటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడో, అలాగే భార్య ఇంటి బాధ్యతలను ఎంతగా నిర్వహిస్తుందో ఇద్దరు గుర్తించాలి. కుటుంబ జీవితం సంతోషంగా సాగాలంటే ఇద్దరి సహకారం, ఓర్పు, నమ్మకం, ప్రేమ అవసరం. ఇంటికి వచ్చిన వెంటనే సమస్యలను ప్రస్తావించడం, కోపంగా మాట్లాడటం లేదా అనవసరమైన విషయాలపై గొడవ పడటం వల్ల కుటుంబ వాతావరణం దెబ్బతింటుంది. అదే సమయంలో భార్య కూడా తన సమస్యలను భర్తతో పంచుకోవడానికి హక్కు కలిగి ఉంటుంది. అయితే సరైన సమయం చూసుకుని ప్రశాంతంగా మాట్లాడుకోవడం ద్వారా అనేక సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చుభార్యాభర్తలు ఒకరికొకరు సమస్యలు కాకుండా పరిష్కారంగా మారాలి. భర్తకు భార్య అండగా, భార్యకు భర్త భరోసాగా నిలిస్తే కుటుంబంలో ఆత్మీయత పెరుగుతుంది. కష్టకాలంలో ఓదార్పు ఇవ్వడం, విజయాల్లో ఆనందాన్ని పంచుకోవడం, తప్పులుంటే ప్రేమగా చెప్పడం, అవసరమైనప్పుడు ధైర్యం చెప్పడం దాంపత్య బంధాన్ని మరింత బలపరుస్తుంది.

ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు.. మనసుకు ప్రశాంతతనిచ్చే చోటు. బయట ప్రపంచంతో పోరాడి ఇంటికి వచ్చిన వ్యక్తికి కుటుంబ సభ్యుల ప్రేమ, ఆప్యాయత, పలకరింపు ఎంతో విలువైనవి. అదే విధంగా ఇంటి బాధ్యతలతో అలసిపోయే భార్యకు కూడా భర్త అర్థం చేసుకుని అండగా నిలవాలి.

అందుకే భార్యాభర్తలు "ఎవరు సమస్య?" అని కాకుండా "మన సమస్యకు పరిష్కారం ఏమిటి?" అని ఆలోచించాలి. పరస్పర గౌరవం, ప్రేమ, అవగాహనతో ముందుకు సాగితే కుటుంబంలో ప్రశాంతత, ఆనందం నెలకొంటాయి. జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు, సామాజిక కార్యకర్త చేరాల రవీందర్ నేత.

## పల్లా సుధీర్ రెడ్డి మరణం కుటుంబానికి, పార్టీకి తీరని లోటు

### సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

దేవరకొండ, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య ):



పల్లా సుధీర్ రెడ్డి మరణం నరసింహారెడ్డి కుటుంబానికి, సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. శనివారం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో కామ్రేడ్ సుధీర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సాంబశివ రావు మాట్లాడుతూ సుధీర్ పెద్దా, చిన్నా తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, ఉద్యోగం చేస్తూనే పార్టీ కార్యక్రమాల్లో చేదోడు వాదోడుగా ఉండేవాడని అన్నారు. సుదీర్ మరణం నరసింహారెడ్డి కుటుంబానికి, పార్టీకి కూడా నష్టమని ఆయన అన్నారు. నరసింహారెడ్డి దంపతులు ధైర్యం కోల్పోకుండా గుండె నిబ్బరంతో ఉండాలని సూచించారు. చేతికి ఎదిగిన కొడుకు తల్లిదండ్రుల కండ్ల ముందే మరణిస్తే ఆ బాధను తట్టుకోవడం చాలా కష్టమని అన్నారు. పల్లా నరసింహారెడ్డి జీవితాంతం పేద ప్రజల కోసం పార్టీ కోసం నిరంతరం పోరాడుతున్నాడని, వారి పోరాటాలు ముందు కూడా అలాగే కొనసాగాలని వారి కుటుంబానికి రాష్ట్ర సిపిఐ పార్టీ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా నరసింహారెడ్డి పల్లా సులోచన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి వెంకటరమణ, పల్లా రంగా రెడ్డి, బొమ్మగాని కిరణ్, మాజీ సర్పంచ్ కిన్నెరి యాదయ్య, కె.గోవర్ధన్, జె.భూపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, ధర్మ, మాధవ రెడ్డి, రవీందర్ శర్మ వెంకటయ్య నరసింహ కృష్ణయ్య, అంజయ్య, దశరథ పాల్గొన్నారు

## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

### చండూర్ లో మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించిన ఎస్ఐ. శివ కుమార్

గట్టుప్పల.సెప్టెంబర్19.వార్త వేదిక సూర్య




ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్ ను చండూర్ ఎస్ఐ శివ కుమార్ శనివారం ఆవిష్కరించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో యువత కోసం ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో 50 ప్రముఖ కంపెనీలతో ఈ నెల 27న జిల్లా పరిషత్ పాఠశాల గ్రామం తంగడిపల్లి లో భారీ మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ గట్టుప్పల్ మండల కోఆర్డినేటర్ మహమ్మద్ అబ్బాస్. దామెర ఉత్తరయ్య. ఏఎస్ ఐ పోలీస్ సిబ్బంది.నారపాక అంజి. కృష్ణ. సాయిలు తదితరులు పాల్గొన్నారు



# నాగర్‌కర్నూల్



## వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య):-

దేవరకొండ పట్టణంలోని పలు వార్డులలో వెలసిన గణేష్ మండపాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేనావత్ కిషన్ నాయక్ శనివారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి మండపం వద్ద నిర్వాహకులు, స్థానిక ప్రజలతో కలిసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ బొజ్జ గణపయ్య అనుగ్రహంతో దేవరకొండ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు మండపాల నిర్వాహకులు ఎంతో నిష్ఠతో, ఆధ్యాత్మిక చింతనతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఐకమత్యానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే వినాయక చవితి వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో, సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, స్థానిక యూత్ సభ్యులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వరస్వామి మల్లెల గట్టు దేవస్థానం దర్శించుకున్న టిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడిత్య రమేష్

దేవరకొండ సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):-



శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానము అర్ధగిరి క్షేత్రము మల్లెలగట్టు హైదరాబాదు రోడ్డు కొండమల్లెపల్లి దేవాలయమునకు బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు శ్రీ వద్య రమేష్ నాయక్ ట2,00,000ఊ రెండు లక్షల రూపాయల విరాళం ప్రకటించినారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ నాయక్‌ని దేవాలయ కమిటీ అధ్యక్షులు బండారు సుధాకర్ (రాము) కోశాధికారి పాంపాటి శ్రీధర్ ఉపాధ్యక్షులు ఎలిమినేటి సాయి సహాయ కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, దొడ్డి సుధాకర్ కార్యవర్గ సభ్యులు ఎం .శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ స్వామి, బొడ్డుపల్లి నిరంజన్ గార్లు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. వద్య రమేష్ గారికి శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉంటుందని దేవాలయ కమిటీ అధ్యక్షులు అన్నారు. శనివారం అర్థగిర క్షేత్రాన్ని సందర్శించి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం కోసం ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్న వద్య రమేష్ నాయక్

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్దిశెట్టి సత్యం, నరేందర్, పాండు, ఘనపురం శంకర్,జాగ్రూ బావోజీ, జబ్బార్ లాల్,కోటేష్, వార్డు సభ్యులు బీమా నాయక్, చింటూ, కుమార్, దుర్గా,రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 9వ వారం హనుమాన్ చాలీసా పారాయణం

దేవరకొండ సెప్టెంబర్ 19 ( వార్తా వేదిక సూర్య ):



కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం విశ్వహిందూ పరిషత్, హనుమాన్ శక్తి జాగరణ, హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే హనుమాన్ చాలీసా పారాయణం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. హనుమంతుడికి అభిషేకం, అలంకరణ చేసి భక్తి పారవశ్యంతో హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు .ఈ సందర్భంగా హనుమాన్ గురుస్వామి భత్తుల పరమేశ మాట్లాడుతూ ప్రతి శనివారం నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు

# ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి



**వాతావరణం, మార్కెట్‌కు అనుగుణంగా ఆరుతడి పంటల ఎంపికపై దృష్టి సారించాలి,**

**శాస్త్రీయ సాగు విధానాలతో వ్యవసాయంలో అధిక లాభాలు సాధించాలి,**

**కిసాన్ మేళాను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అందిపుచ్చుకొని సాగు ఖర్చులను తగ్గించుకుంటూ అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు.

శనివారం పాలెంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా, రైతు--శాస్త్రవేత్తల సమావేశం, వ్యవసాయ ప్రదర్శనను రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు ఏవీఎన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. వివిధ పంటల సాగు విధానాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ యంత్ర పరికరాలు, పంటల సంరక్షణ పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

రైతులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంటల సాగుకు ముందు తప్పనిసరిగా నేల పరీక్షలు చేయించుకొని భూసారానికి అనుగుణంగా ఎరువులను వినియోగించాలని తెలిపారు.

ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రానున్న రబీ సీజన్‌లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, పంటల వైవిధ్యీకరణపై వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని కోరారు.

అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల సాగు ఖర్చులు పెరగడంతో పాటు నేల సారవంతత దెబ్బతినే అవకాశం ఉందన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులు, పురుగుమందులను వినియోగిస్తూ సమగ్ర సస్యరక్షణ విధానాలను పాటించాలని సూచించారు.

వ్యవసాయంలో యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సూక్ష్మ సాగునీటి, ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.

రైతులు కేవలం పంటల ఉత్పత్తిపైనే కాకుండా నాణ్యత, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అంశాలపై కూడా దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం, రైతు సమూహాలుగా ఏర్పడి ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.

వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి శాస్త్రీయ పరిష్కారాలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ, సంక్షేమ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పంటల సాగుకు ముందు పూర్తిస్థాయి అవగాహన కల్పించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందించే సబ్సిడీని అందిపుచ్చుకొని లాభదాయకమైన వ్యవసాయానికి బదిలీ కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

కిసాన్ మేళాలో నిర్వహించిన రైతు--శాస్త్రవేత్తల సమావేశంలో రైతులు తమ పంటల సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లారు. తెగుళ్లు, చీడపీడల నివారణ, ఎరువుల వినియోగం, అధిక దిగుబడుల సాధన, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక తదితర అంశాలపై శాస్త్రవేత్తలు సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, పాలెం ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ కృష్ణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞానశేఖర్, జిల్లా భూగర్భ జల అధికారిణి దివ్యజ్యోతి, అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి, కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ శైల, వ్యవసాయ శాఖ అధికారులు, ఆత్మ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొట్టిన ఇసుక్కా టిప్పర్

**తప్పిన పెను ప్రమాదం.. ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**

వార్త వేదిక సూర్య, నాగర్ కర్నూల్ జిల్లా



ఆర్టిసి బస్సు ను ఇసుక టిప్పర్ ఢీ కొట్టిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో సమీపంలో శనివారం చోటు చేసుకుంది. తాండూరు నుంచి శ్రీశైలం వెళ్తున్న ు+ 34ౡ 0002 నెంబర్ గల ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న ఝా 31 ు 1196 నెంబర్ గల ఇసుక టిప్పర్ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇసుక లోడుతో ఉన్న టిప్పర్ కారణంగానే ప్రమాదం సంభవించిందని, టౌన్ లో కూడా ఇసుక టిప్పర్లు ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వేగంగా నడపడంతో వాహనదారులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక టిప్పర్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై ఎస్సై వెంకట్ రెడ్డిని వివరణ కోరగా స్థానికులు 100 దయలకు ఫోన్ చేయగా తమ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

# పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య శిబిరం




నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య )

"స్వచ్ఛతలో భాగస్వామ్యం -- స్వచ్ఛ భారత్, వికసిత భారత్" అనే థీమ్‌తో స్వచ్ఛతయె సేవ (ఎస్ హెచ్ ఎస్)--2026 కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎఫ్‌సీఐ నల్గొండ డివిజనల్ కార్యాలయం/బీఎస్‌సీ నల్గొండలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యుల కోసం నల్గొండ రివర్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులు డా.కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సంస్థ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం మరియు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ శిబిరంలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత



మరియు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అవసరమైన వైద్య సూచనలు, ఆరోగ్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కృష్ణమూర్తి , రత్న స్వప్న , ఏడుకొండలు , రాకేష్ , ఉద్యోగులు బాబీ నాయక్, క్రాంతి, సతీష్ రెడ్డి , రాఘవేంద్ర , జనార్దన్ , అజయ్ , రాజు , హమాలీల ప్రతినిధి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా న్యాయవాది పాదం భవానీ కి ఘన సన్మానం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సెప్టెంబర్ 9 న నిర్వహించిన కార్యక్రమంలో కాళోజీ తెలంగాణ జూనియర్ మహిళా న్యాయవాదుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ న్యాయవాదులకు కాళోజీ నంది అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కాళోజీ తెలంగాణ జూనియర్ మహిళా న్యాయవాదుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు పెద్ది రాగిణి రాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా శనివారం నల్గొండ బార్ అసోసియేషన్లో తెలంగాణ బార్ అసోసియేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సామల రామిరెడ్డి చేతుల మీదుగా మహిళా న్యాయవాది పాదం భవానీ అడ్వకేట్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, సెక్రటరీ అశోక్ కుమార్, బార్ మెంబర్స్, సంధి శ్రీనివాస్ రెడ్డి, ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు ఇ.ప్రియాంక, అమరావతి, నాంపల్లి భాగ్య,ఎం వరుణ, , అంజన, గంగ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య )



ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు యూనియన్ బ్యాంక్ అందిస్తున్న ఈడబ్ల్యూఎస్ (ఈ డబ్ల్యూ ఎస్) పథకాన్ని సద్వినియోగం చేసుకుని సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ డీజీఎం డి. వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నల్లగొండలోని మనోరమ హోటల్‌లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈడబ్ల్యూఎస్ పథకం అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి సొంతింటి నిర్మాణం లేదా కొనుగోలుకు బ్యాంకు ద్వారా అందించే సహకారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎల్‌పీ హెడ్ నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. ఈడబ్ల్యూఎస్ పథకాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, అర్హతలు, వడ్డీ రేట్లు, అవసరమైన పత్రాలు, పథకం ప్రాధాన్యత తదితర అంశాలను వివరించారు. అర్హులైన వారు బ్యాంకును సంప్రదించి పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం మహిళా సంఘాలకు రీజినల్ హెడ్ డీజీఎం డి. వెంకటేశ్వర్లు, ఆర్ఎల్‌పీ హెడ్ నరేంద్ర వర్మల చేతుల మీదుగా కోటి రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ యూనియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు జి.అనిల్‌కుమార్, జె.దుర్గాప్రసాద్, వి.చంద్రశేఖర్‌తో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం

**గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కట్ట సూర్య సంపత్**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండలో వినాయక నిమజ్జనోత్సవానికి నల్లగొండ నగర గణేష్ ఉత్సవ సమితి తరపున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అధ్యక్షుడు కర్నాటి యాదగిరి ప్రధాన కార్యదర్శి కట్ట సూర్య సంపత్ తెలిపారు.. నల్లగొండ లోని ఉత్సవ సమితి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నగరంలో 900 కు పైగా విగ్రహాలు ఏర్పాటు చేయగా, అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసామని అన్నారు. ఈ నెల 23 న జరిగే గణేష్ నిమజ్జనోత్సవం కోసం నల్లగొండ బైపాస్ లోని వల్లభరావు చెరువు, హాలియా వద్ద ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జనం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 9 ఫీట్ల లోపు ఉన్న విగ్రహాల కు నల్లగొండ వల్లభరావు చెరువు, 10 ఫీట్లు ఆ పై ఎత్తు కలిగిన విగ్రహాలను సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జనం చేసుకోవాలని సూచించారు.. ఇప్పటి వరకు దాదాపు 2 వందలకు పైగా విగ్రహాల నిమజ్జనం జరిగిందని, స్థానికంగా ఉన్న రోడ్లు మరమ్మత్తు తో పాటు విద్యుత్ వైర్లు సరిచేయించే విధంగా మున్సిపల్ అధికారులను కోరామని అన్నారు.. నవరాత్రులు ఎంత గొప్పగా నిర్వహిస్తున్నారో, నిమజ్జనోత్సవం కూడా అంతే వైభవంగా భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి కోశాధికారి ఓరుగంటి వంశీ, ఉపాధ్యక్షులు రాయల కృష్ణయ్య, కార్యదర్శులు ఉంద్యాల ప్రకాష్ రెడ్డి, భజరంగ్ దళ్ నరసింహ, తేలు అన్నరవి, పోట్టిపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బి యర్ యస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్

దేవరకొండ సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య):-



గుడిపల్లి మండలం లోని చిలక మర్రి గ్రామానికి చెందిన అదాసు మురళి - శ్రీ దేవి గార్ల కుమారులు జీవన్ మైథిలీ లా జన్మదిన వేడుకల్లో పాల్గొని శు భాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనపురం శంకర్, రజినీకాంత్ కుర్రోని తండా ,వార్డు సభ్యులు కొర్ర భీమ నాయక్ చింటూ కోటేష్, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 122
ఆదివారం 20 సెప్టెంబర్ 2026






## మానవత్వం చాటుకున్న అభిమన్యు రెడ్డి..

### బాధిత కుటుంబానికి రూ.5 వేల సాయం

**రాజాపూర్, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):**
రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లె వెంకటయ్య (53) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి వెంకటయ్య మృతికి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా నిలిచారు.
అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావలి రామకృష్ణ, వార్డు సభ్యుడు రాచమల్ల యాదగిరి, నాయకులు నర్సింలు, రవి, రాజు, మల్లేష్, శ్రీశైలం, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి లక్ష రూపాయల ఆర్థిక సాయం

### మెరుగైన వైద్యం అందేలా మాజీ మంత్రి చొరవ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):**



పాలమాకుల సమీపంలో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నవాబ్‌పేట్ మండలం మెట్టు గడ్డ తండాకు చెందిన డ్రైవర్ అశోక్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి వెంటనే స్పందించారు. బాధితుడు అశోక్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు కాంటినెంటల్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, అవసరమైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. అంతేకాకుండా చికిత్స ఖర్చుల కోసం తక్షణమే రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అశోక్‌కు మెరుగైన వైద్యం అందేలా నిరంతరం పర్యవేక్షిస్తూ, కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తామని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## రుద్రారంలో పింఛన్ దరఖాస్తుల పరిశీలన..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):**



రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో పింఛన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఎంపీవో ఆధ్వర్యంలో చేపట్టిన పింఛన్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను ఎంపీడీఓ జయరాం నాయక్,ఎంపీవో బద్రు నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలు, సంబంధిత పత్రాలను అధికారులు పరిశీలించి అర్హతలను నిర్ధారించే ప్రక్రియను చేపట్టారు. కార్యక్రమంలో పీఎస్ సిబ్బందితో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని పరిశీలన ప్రక్రియకు సహకరించారు.

## జూరాల ఆయకట్టు పంటలను కాపాడేందుకు వెంటనే నీరు విడుదల చేయాలి

### మూడు రోజుల్లో సాగునీరు అందించాలి..

### మంత్రి ఉత్తమ్‌కు ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య ):**



జూరాల ప్రాజెక్టు పరిధిలోని గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల్లో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కోరారు. ఈ విషయంపై శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఎంపీ ఫోన్‌లో మాట్లాడి, జూరాల ఆయకట్టు పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు.
జూరాల ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన పంటలకు ప్రస్తుతం తగినంత నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని డీకే అరుణ తెలిపారు. గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, తమ పంటలను కాపాడాలని కోరుతూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు చేపడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే మూడు రోజుల్లోగా జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఎంపీ డీకే అరుణ కోరారు. పంటలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత నీటిని విడుదల చేసినా రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆమె పేర్కొన్నారు. రైతులు చెమటోడ్చి సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. రైతుల పరిస్థితిని మానవీయ కోణంలో పరిగణనలోకి తీసుకుని, జూరాల దిగువన ఉన్న సాగుభూములకు తక్షణమే నీటిని విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రిని డీకే అరుణ కోరారు. పంటలను కాపాడేందుకు ఆలస్యం చేయకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ విషయంపై అధికారులతో సమీక్షించి, రైతులకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీ పేర్కొన్నారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు





## అన్నదానంలో పాల్గొన్న ఏపీ మిథున్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి నగరంలోని పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ సమితి, క్లాక్ టవర్, రామ్ మందిర్ చౌరస్తా, వీరన్నపేట్, టీడీ గుట్ట తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.
అనంతరం హమాలి సంఘం, రామ్ మందిర్ చౌరస్తా, టీడీ గుట్ట ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో మిథున్ రెడ్డి పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజల కష్టాలు, విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక ఐక్యత, సోదరభావం, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు మానవతా విలువలను పెంపొందిస్తాయని, భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాల్లోనూ విధి నిర్వహణకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలి

### సిబ్బందికి రైన్‌కోట్లు పంపిణీ చేసిన ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):**
వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ శాఖ రైన్‌కోట్లను పంపిణీ చేసింది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఆదేశాల మేరకు శనివారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పోలీస్ సిబ్బందికి రైన్‌కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పోలీస్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. సిబ్బంది విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన రక్షణ పరికరాలు, సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు తదితర విధుల్లో పనిచేసే సిబ్బంది రైన్‌కోట్లను వినియోగించుకుని వర్షాల నుంచి రక్షణ పొందుతూ సురక్షితంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రతతో పాటు పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, భద్రతకు కూడా జిల్లా పోలీస్ శాఖ సమాన ప్రాధాన్యత ఇస్తుందని ఎస్పీ తెలిపారు. సిబ్బందికి



మెరుగైన పని వాతావరణం కల్పించేందుకు అవసరమైన సదుపాయాలను నిరంతరం అందుబాటులోకి తీసుకువస్తామని ఆమె పేర్కొన్నారు.

## వరల్డ్ స్నేక్ బైట్ అవగాహన దినోత్సవం సందర్భంగా

# విద్యార్థులకు అవగాహన సదస్సు




**వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో వరల్డ్ స్నేక్ బైట్ ఎవర్నెస్ డే సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పాము కాటు నివారణ, తక్షణ వైద్యం, పాముల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రియాంక, ఇంటర్నేషనల్ స్నేక్ కన్జర్వేషన్ సొసైటీ స్నేక్ క్యాచర్ వంశీ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పాము కాటు కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అవగాహన లేకపోవడం, చికిత్సలో ఆలస్యం కారణంగానే ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. పాము కరిచిన వెంటనే భయాందోళనకు గురికాకుండా బాధితుడిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. తక్షణ వైద్యం అందితే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు. పాము కాటుకు గురైన వారు మంత్రగాళ్లను ఆశ్రయించడం వంటి మూఢనమ్మకాలను విడనాడాలని సూచించారు. విషపూరిత పాముకాటు విషయంలో వైద్యం ఆలస్యం చేయడం ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.
స్నేక్ క్యాచర్ వంశీ మాట్లాడుతూ పాములు కనిపించినప్పుడు వాటికి ఎలాంటి హాని తలపెట్టకుండా సురక్షితంగా దూరంగా ఉండాలని సూచించారు. పాములు పంట పొలాల్లో ఎలుకలు, ఇతర చిన్న జీవుల సంఖ్యను నియంత్రించడం ద్వారా పంటలకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇళ్లలోకి పాములు వచ్చినప్పుడు వాటిని చంపకుండా స్నేక్ క్యాచర్లకు సమాచారం అందిస్తే వాటిని సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతాల్లో వదిలేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం. అంజయ్య, ×ూూజ కోఆర్డినేటర్ వనిత, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటర్ ఉమాదేవి, కోదండరాములు, నరేష్,రామకృష్ణ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోస్ ప్రాజెక్టుపై మరో ముందడుగు..

### రైతులతో నెగోషియేషన్ కమిటీ సమావేశం..

### ఎకరాకు రూ.20 లక్షల పరిహారం: ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి




**మహబూబ్‌నగర్ బ్యూరో సెప్టెంబర్ 19(వార్త వేదిక సూర్య ):**
దేవరకద్ర నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియలో మరో కీలక ముందడుగు పడింది. ప్రాజెక్టు కోసం భూములు ఇవ్వనున్న రైతులతో నెగోషియేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, సంబంధిత అధికారులు, బసాయిపల్లి, చౌదర్పల్లి, జీనుగురాల గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) సమావేశానికి హాజరై రైతులతో చర్చించారు.
ఈ సందర్భంగా భూసేకరణకు సంబంధించిన అంశాలతో పాటు రైతుల సమస్యలు, అభ్యంతరాలను ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.
కొడంగల్ ప్రాంతంలో ఇస్తున్న పరిహారం తరహాలోనే తమ ప్రాంత రైతులకు కూడా మెరుగైన పరిహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, రైతులకు అత్యధికంగా ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందించేందుకు అంగీకరించినట్లు చెప్పారు. భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**దేశవ్యాప్తంగా పోటీ.. దేవరకద్రకు దక్కిన అవకాశం...**
బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. బ్రహ్మోస్ బృందం దేవరకద్ర ప్రాంతంలో స్థల పరిశీలన చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్, కేరళతో పాటు మరికొన్ని రాష్ట్రాలు కూడా ప్రాజెక్టును తమ ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు.
తెలంగాణలోని ఇతర నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తమ ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పాటు దేవరకద్ర ప్రాంతంలోని అనుకూల పరిస్థితులు, రాష్ట్ర ప్రభుత్వం--కేంద్ర రక్షణ శాఖ మధ్య జరిగిన నిరంతర సంప్రదింపుల ఫలితంగా ప్రాజెక్టు దేవరకద్ర ప్రాంతానికి వచ్చే అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే వివరించారు.

**పారిశ్రామిక అభివృద్ధికి బాట...**
బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటైతే దేవరకద్రతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధాన యూనిట్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటయ్యే అవకాశం ఉండటంతో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.
మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్, ఐటీ, పరిశోధన తదితర రంగాల్లో అవకాశాలు విస్తరించడంతో పాటు రవాణా, హోటళ్లు, వ్యాపార రంగాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పెద్ద రక్షణ పరిశ్రమ ఏర్పాటుతో ప్రాంతంలోని రహదారులు, ఇతర మౌలిక వసతులు కూడా మెరుగుపడే అవకాశం ఉందని చెప్పారు.

**యువతకు కొత్త అవకాశాలు...**
బ్రహ్మోస్ వంటి జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక రక్షణ ప్రాజెక్టు దేవరకద్ర ప్రాంతానికి రావడం ఒక గొప్ప అవకాశమని జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే దేవరకద్ర రక్షణ పరిశ్రమకు కీలక కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందని తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగాలు, రైతులకు పరిహారం, వ్యాపార రంగానికి కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించి రైతుల సహకారం, వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య ):**
భూత్పూర్ మండలం పాత మొల్గర గ్రామంలో భూత్పూర్ మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి, ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
అనంతరం కొత్త మొల్గర గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పెన్షన్ల వెరిఫికేషన్, ఎస్ఐఆర్ (సర్ ) వెరిఫికేషన్ ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి వెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో అర్హులైన వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన విద్యార్థులు

### పాముకాటు నివారణపై అవగాహన కల్పించిన డా. సదాశివయ్య

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):**



జడ్చర్లలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఉన్న తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను షాద్‌నగర్‌కు చెందిన బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌కు చెందిన సుమారు 180 మంది విద్యార్థులు సందర్శించారు.
ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. డి. నర్మద, గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. డా. సదాశివయ్య విద్యార్థులను గార్డెన్‌లోని వివిధ విభాగాలకు తీసుకెళ్లి అక్కడి మొక్కల ఔషధ, పర్యావరణ ప్రాధాన్యతలను వివరించారు.

**పాముకాటు నివారణపై అవగాహన...**
అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పాముల గుర్తింపు, సంరక్షణ, పాముకాటు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స తదితర అంశాలపై డా. సదాశివయ్య అవగాహన కల్పించారు. గార్డెన్‌లో సంరక్షిస్తున్న నాగుపాము, జెర్రిపోతు, పూడుపాము తదితరాలను విద్యార్థులకు చూపించి వాటి పర్యావరణ ప్రాధాన్యతను వివరించారు. పాముకాటు జరిగినప్పుడు మంత్రగాళ్లు, నాటు వైద్యులను ఆశ్రయించకుండా బాధితుడిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. సరైన సమయంలో వైద్యం అందించడం ద్వారా పాముకాటు వల్ల సంభవించే ప్రాణనష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులు కళాశాలలోని జువాలజీ ల్యాబ్‌ను సందర్శించి వివిధ జంతు నమూనాలను పరిశీలించారు. విద్యార్థులకు గార్డెన్‌లో పెంచుతున్న ఔషధ మొక్కలను బహూకరించారు.
కార్యక్రమంలో జంతుశాస్త్ర అధ్యాపకురాలు ఇస్రాత్ సుల్తానా, పాఠశాల ఉపాధ్యాయులు షేక్ నవాబ్, మురళీకృష్ణ, అనిత, లత, పరిశోధక విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్-3 వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY

# పిఏసిఎస్ చైర్‌పర్సన్‌గా ఈడ్దుల మస్తాన్ బాబు





**చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య:సెప్టెంబర్ 19** :యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) పర్సన్ ఇన్చార్జి కమిటీ ఛైర్‌పర్సన్‌గా ఈడ్దుల మస్తాన్ బాబు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా సహకార అధికారి కె నాగార్జున సమక్షంలో ఈడ్దుల మస్తాన్ బాబుతో పాటు పర్సన్ ఇన్చార్జి కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మస్తాన్ బాబు, నూతన కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పూలమాలలు వేసి, శాలు వాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చైర్ పర్సన్ గా ఈడ్దుల మస్తాన్ బాబు (దండు మల్కాపురం), సభ్యులుగా పర్నె శివారెడ్డి (లింగోజిగూడెం),బొబ్బిళ్ల రాజేందర్ (చౌటుప్పల్), సుర్కంటి లక్ష్మమ్మ (లింగారెడ్డిగూడెం),నల్ల నరేందర్ రెడ్డి (మందోల్లగూడెం), జక్కిడి వెంకట్ రెడ్డి (పెద్ద కొండూరు), రావుల స్వామి (తంగడపల్లి), ఎర్ర పెంటయ్య (పీపల్ పహాడ్),పానుబోతు లచ్చిరాం నాయక్ (పీపల్ పహాడ్), గుర్రం మనోహర్ రెడ్డి (డి నాగారం),మల్కాపురం సుగుణమ్మ (డి నాగారం), మేకల దేవేందర్ రెడ్డి (ఖైతాపురం), బత్తుల శ్రీహరి (ధర్మోజిగూడెం) లు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన చైర్పర్సన్ ఈడుదుల మస్తాన్ బాబు తో పాటు సభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం చైర్ పర్సన్ మస్తాన్ బాబు మాట్లాడుతూ తాను నూతన చైర్పర్సన్ గా ఎంపిక కావడానికి కృషిచేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని మస్తాన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె సురేష్, ఏఎంసి ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోశిక వినయ్, పిఏసిఎస్ కార్యదర్శి వై రమేష్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ రైతుల సంక్షేమాభివృద్ధికి, పరపతి సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.



# యాదాద్రి భువనగిరి

## విద్యార్థుల సంక్షేమానికి అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి

**- సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్**

**బొమ్మలరామారం,సెప్టెంబర్ 19 , వార్త వేదిక సూర్య:** మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి అభివృద్ధికి పూర్వ విద్యార్థు లు ముందుకు రావాలని మండల కేంద్ర సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎండ నుంచి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో మండల కేంద్రానికి చెందిన సీనియర్ రిపోర్టర్ దేవస్థాన కమిటీ డైరెక్టర్ జూపల్లి బాలకృష్ణ ఆయన కుమారుడు జుపెల్లి రుద్రాన్స్ జన్మదినం సందర్భంగా పాఠశాలకు ఉచితంగా అందజేసిన ఫ్యాన్లను సర్పంచ్ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఉమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈరోజు ఉన్నత స్థానాలలో స్థిరపడ్డ నాటి విద్యార్థులు వారు చదువుకున్న గ్రామానికి పాఠశాల అభివృద్ధికి తోచిన సహాయం అందజేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగయ్య ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ బేతాళ శ్రీనివాసులు తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు బండి రాజు బేతాళ పాండు పాల్గొన్నారు.

## కాకినాడ బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 19 , వార్త వేదిక సూర్య:** ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు లభించే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రక్తహీనత నివారణకు ఉపయోగపడే పోషకాహారాన్ని నిత్య ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ మేడమ్, అంగన్‌వాడీ టీచర్ పుట్టా నాగమణితో పాటు తల్లులు, పెద్దలు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోషకాహారం, రక్తహీనత నివారణపై పలు సూచనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, 0--6 సంవత్సరాల చిన్నారులు, తల్లులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాతి కడీల దొంగతనంలో కేసు నమోదు

**మోత్కూరు, సెప్టెంబర్ 19 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని కస్తూర్బా పాఠశాల వద్ద ఉన్న రాతి కడీలను దొంగిలించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సి.వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల చెంతనే ఉన్న మినీ స్టేడియం కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులకు డి ఎం ఎఫ్ టి నిధులతో రాతి కడీల పనులు చేయడం కోసం అక్కడ వేయగా సంబంధిత సివిల్ కాంట్రాక్టర్ పల్లపు లేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దొంగతనానికి పాల్పడిన ఆలకుంట్ల శ్రీను, పి నర్సింహ్మ, జి రాజు, కృష్ణ, బి వెంకటేష్, పల్లపు స్వామి, పాలకుంట్ల మహేష్,గొలుసుల నవీన్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సదర్ బాధితులు తాము దొంగతనానికి వెళ్లలేదని పర్లేదుల వెంకన్న అనే వ్యక్తి తన కడీలు కసురుబ పాఠశాల వద్ద ఉన్నాయని,తన సొంత ప్లాట్ వద్దకు తీసుకెళ్లాలని కూలి పనులకు పిలిస్తే వెళ్ళామని వారు విలేకరులకు తెలిపారు.

## బంజారాహిల్స్ 31వ వార్డులో ఘనంగా అన్నప్రసాదం



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 19,వార్త వేదిక సూర్య :** బంజారాహిల్స్ 31వ వార్డులో స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ ఆకాంక్ష్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ అన్నప్రసాదాన్ని కందుల నర్సిరెడ్డి గారు మరియు కందుల లక్ష్మారెడ్డి గారు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ గారు మాట్లాడుతూ, యువత ఇలాంటి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని, ప్రజలను ఒకచోట చేర్చి అందరూ కలిసి పాల్గొనడం ద్వారా ఐక్యత, సోదరభావం మరింత బలపడతాయని అన్నారు. యువత సమాజ సేవలో చురుకుగా పాల్గొని, ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ గారు, వార్డు సభ్యులు బానోత్ సంతోష్ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో స్నేహ యూత్ సభ్యులు గుండూరు రజనీకాంత్, గంగసాని నరేశ్, తోట విజయకుమార్, జోగు పురుషోత్తం, జటంగి సాయిగణేశ్, కాటం వినీత్ కుమార్, దడ్డి చరణ్, శ్రీరాం, హరిబాబు, కందుల లక్ష్మారెడ్డి, సైదులు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అన్నప్రసాదం అందిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన స్నేహ యూత్ సభ్యులను, అలాగే అన్నప్రసాదాన్ని అందించిన కందుల నర్సిరెడ్డి గారు, కందుల లక్ష్మారెడ్డి గారిని ఈ సందర్భంగా అభినందించారు.

## ఘనంగాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ గణేషుడి నిమజ్జనం

**- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు**




**(యాదాద్రి భువనగిరి బ్యూరో ),సెప్టెంబర్ 19 వార్తా వేదిక సూర్య**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ గణేష్ శోభాయాత్ర ఈరోజు సాయంత్రం అత్యంత వైభవంగా ముగిసింది. ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించారు. రూ. 39 వేలకు లడ్డును వేలం పాటలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ దక్కించుకున్నారు. అదేవిధంగా షెల్లా షాలువలను రూ. 5116/- లకు వస్తువుల సాయికిరణ్ కైవసం చేసుకున్నారు. అనంతరం నృత్య ప్రదర్శనలతో పుర వీధుల్లో గణేష్ఘణ్ణి ఊరేగించి గంగకు తరలించి భువనగిరి పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీ అవేస్ చిస్తీ, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి పోతశీశెట్టి మంజుల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కూర వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్లపల్లి రవి కుమార్, కౌన్సిలర్లు శ్రీ జాలిగశీ విగ్నేష్, శ్రీ బొంత నర్సింహా, శ్రీ బురానుద్దీన్, శ్రీ షఫీక్ అహ్మద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీ మంగ ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీ ఎల్లమ్మ జంగయ్య, ఆత్మ చైర్మన్ శ్రీ ఎలిమినేటి కృష్ణా రెడ్డి, బెండె లాల్ రాజ్, రఘుబాబు, కొల్లూరి రాజు, తాడూరి నర్సింహా, రంగ కృష్ణ, బెండే శ్రీకాంత్, ఏడుమేకల మహేష్, చందు, పెంట ప్రవీణ్, జంగయ్య, దేవరకొండ నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

## నాంచారిపేట గౌడ్స్ కాలనీలో ఘనంగా అన్నదానం, ప్రత్యేక పూజలు



**మోటకొండూరు/ వార్తా వేదిక సూర్య:-** మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామంలోని గౌడ్స్ కాలనీలో విగ్రహ దాతలు నరేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు విగ్రహానికి పూలమాలలు వేసి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. అనంతరం కాలనీ వాసులు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు స్థానికులు విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి భావంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల దాతలను గ్రామస్తులు అభినందించారు.

## ఎస్వీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అడ్డగూడూరు మండల కేంద్రం లోని (మర్రిగడ్డలో) ఎస్వీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం విజయలక్ష్మి జ్యువెలర్స్ అధినేత మధురామ్ చౌదరి- సుమన్ చౌదరి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, యూత్ సభ్యులు మధు, సురేష్, నరేష్, వరుణ్, నరేందర్ రెడ్డి, మహేష్, శ్రీధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలోని పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవన ఆవరణలో బహుజన నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం చేపడుతున్న నిర్మాణ పనులను చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం శనివారం దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేనేత కార్మికుల సంక్షేమానికి, బహుజనుల హక్కుల కోసం అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు అపారమైనవని కొనియాడారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే సంఘ ప్రాంగణంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కోశాధికారి సాయిని పురుషోత్తం, చేనేత సహకార సంఘం డైరెక్టర్ గుర్రం మల్లేష్‌తో పాటు పలువురు చేనేత సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు పాత్ర నిత్య స్ఫూర్తిదాయకం



**ఆలేరు, (వార్త వేదిక సూర్య) సెప్టెంబర్ 19:** తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు పోషించిన పాత్ర మరువలేనిది ప్రజా వాగ్గాయకారుడు శాసనమండలి సభ్యులు గోరేటి వెంకన్న అన్నారు. ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే, ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి కోల కిషన్, బెల్లంకొండ,కాయితి, వీరారెడ్డి, వారి స్థూపాలకు నివాళులర్పించి, వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు పోషించిన పాత్ర మరువలేదేనని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అయిద్వా ఆధ్వర్యం,లో పాలకుర్తి నుంచి ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం వీరవనితల స్ఫూర్తి యాత్ర ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి గురువారం రోజున, చేరుకున్నారు.ఈ సందర్భంగా ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మహిళలు నిజాం నిరంకుశ పాలన దొరల దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు . చాకలి ఐలమ్మ ఆరుట్ల కమలాదేవి తదితర వీరతలు తమ పోరాటాలతో మహిళలు ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు. అన్యాయానికి దోపిడీకి వ్యతిరేక తిరగబడితే సాధించగలమనే విశ్వాసాన్ని తెలంగాణ సాయుధ పోరాటం ప్రజలలో కల్పించిందన్నారు. ఆ వీరమని తల జీవితాలు పోరాటాలు చరిత్రను నేటి మహిళలు గోరేటి వెంకన్న పిలుపునిచ్చారు. ఐద్వారాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ . పాలకుర్తి లో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రారంభమైన వీరవనితల స్ఫూర్తి ఆరుట్ల కమలాదేవి దయాగ్రమైన కొలనుపాక చేరుకొని ముగిసిందన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు భూమి బుక్తి విముక్తి కోసం సాగించిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని తెలిపారు.. మహిళలు పోరాటయోధులు త్యాగాల నేటి తరానికి నిత్యం స్ఫూర్తి నిలుస్తాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో సంబంధం లేని బ్రిటిష్ వారికి దోపిడీ దారులకు ఆనాడు ఏజెంట్గా పని చేసిన మతోన్మాద పార్టీ నేడు చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తూ ప్రజల మధ్య నిత్యం మతసామరస్యాలతో ఉంటే యావత్తు తెలంగాణ సమాజ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నాటి వీరమని తన పోరాట స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు గౌరవం మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో వీరవనితల స్ఫూర్తి యాత్ర బృందం సభ్యులు ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆరు అరుణ, జ్యోతి, కే ఎన్ ఆశాలత, బుగ్గ వీధి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, కొలనుపాక గ్రామ సర్పంచ్ యాకమ్మ మెరుగు రమణ, వరలక్ష్మి, కొండ అనురాధ, సరోజ, ఆలేరు మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యురాలు ఇర్ఫాన్, ఐద్వా నాయకురాలు, మొరిగాడి స్వరూప, అయిలీ చంద్రకళ, ఘనగాని భాగ్యలక్ష్మి,, మల్లెపల్లి లలిత, మాయ రాణి, ఆవుల కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి హక్కులే లక్ష్యం.. పోరాటమే మార్గం!

**- 90 ఏళ్లుగా విద్యార్థి లోకం కోసం ఏఐఎస్ఎఫ్ ఉద్యమ ప్రస్థానం.. హనుమకొండ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి**

**- ఉప్పుల శాంతికుమార్**




**భువనగిరి టౌన్,సెప్టెంబర్ 19 ,వార్త వేదిక సూర్య :**విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90 ఏళ్లుగా నిరంతర పోరాటం సాగిస్తోందని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ అన్నారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విద్యార్థులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భువనగిరి పట్టణంలో వార్షికోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'చదువు--పోరాడు' నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం నింపుతూ, విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ఏఐఎస్ఎఫ్ అనేక ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు విద్యారంగంలో ప్రభుత్వ బాధ్యత మరింత పెరగాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

**విద్యార్థుల సమస్యలపై గళం..**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని శాంతికుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు.భవిష్యత్ ఉద్యమాలకు స్ఫూర్తి..విద్యార్థుల సమస్య ఏదైనా ఏఐఎస్ఎఫ్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. హనుమకొండలో జరగనున్న 90వ వార్షికోత్సవాలు మూడు రోజుల పాటు విద్యార్థి ఉద్యమ చరిత్రను గుర్తుచేసే వేదికగా నిలవడంతో పాటు భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కందుల మధు, అశోక్, నరేందర్, రవీందర్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల రోజులుగా పారిశుధ్య పనులు కరువు

**- 33వ వార్డులో పేరుకుపోయిన చెత్త.. కమిషనర్ ఛాంబర్‌లో కౌన్సిలర్ బైఠాయింపు**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 19,వార్త వేదిక సూర్య :**భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 33వ వార్డు విద్యానగర్ ప్రాంతంలో నెల రోజులుగా పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాకోటి నగేష్ నిరసన తెలిపారు. వార్డులో మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో నేలపై కూర్చొని బైఠాయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాకోటి నగేష్ మాట్లాడుతూ.. గత నెల రోజులుగా వార్డులో పారిశుధ్య సిబ్బంది లేకపోవడంతో వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పారిశుధ్య సమస్యల కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వార్డు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే పారిశుధ్య సిబ్బందిని నియమించి, పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థి



**బొమ్మలరామారం, వార్తా వేదిక సూర్య: సెప్టెంబర్ 19** మండలంలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన రంగాపురం స్వామి-వర లక్ష్మి కుమారుడు రంగాపురం సాయి చరణ్ ఎంబి బిఎస్సి టు సాధిం చాడు. సాయి చరణ్ నీటిలో 21 81 31 ర్యాం కులో 424 మార్కులు సాధించాడు. చిన్ననాటి నుండి విద్యపై మక్కువ పెంచుకొని ఇంత కష్టమైనా వైద్య విద్య లో సీటు సంపాదించాలని పట్టుదలతో చదివాడు. ఇదే పద్యం లో కాలోజి నారాయణరావు యూనివర్సిటీలో నిర్వహించిన కౌన్సిలింగ్లో మొదటి విడతలోనే మెడికల్ కాలేజీ మంచిర్యాలలో ఎంబిబిఎస్ సీటును సాధించాడు. జలాల్పూర్ గ్రామంలో సాయిచరణ్ గ్రామస్తులు కుటుంబ సభ్యులు పలువురు నాయకులు అభినందించారు . తన గెలుపుకు తల్లిదండ్రుల సహకారం మరువలేని తన కుటుంబానికి గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని సాయిచరణ్ తెలిపాడు. ప్రజలకు పేదరికం అడ్డు కాదని సాయిచరణ్ చూపించాడని ఆయనను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు మంచి ఉన్నత స్థానాల్లో నిలవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## శ్రీహిందూ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**రామన్నపేట, సెప్టెంబర్ 19: (వార్తా వేదిక సూర్య)** శ్రీహిందూ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ డాక్టర్ పనకంటి భాస్కర్‌రావు, ఇన్‌చార్జ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, విద్యాభివృద్ధికి అవసరమైన సూచనలు అందించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీనియర్ ఫ్యాకల్టీ చేపూరి సతీష్‌కుమార్, మ్యాథ్స్ లెక్చరర్ శ్రీనివాస్, కంప్యూటర్ లెక్చరర్ శ్రీశైలం, తెలుగు ఫ్యాకల్టీ లింగాస్వామి, సునీల్, శ్వేత, వెన్నెల, కల్యాణి తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల సమిష్టి సహకారంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.



# యాదాద్రి భువనగిరి

## సింగిల్ విండో చైర్మన్‌గా మస్తాన్ బాబు యాదవ్ నియామకం హర్షణీయం

**- యాదవుల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు అభినందనలు**

**- యాదవ్ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా. చిలకల శ్రీనివాస్ యాదవ్**



**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 వార్తా వేదిక సూర్య:**

చౌటుప్పల్ మండల సింగిల్ విండో చైర్మన్‌గా మస్తాన్ బాబు యాదవ్ నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర యాదవ్ జేఏసీ వైస్ చైర్మన్ డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ,యాదవ్ సంఘం మండల అధ్యక్షుడు చినకని మల్లేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మండలంలో యాదవుల ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న కృషి, సామాజికంగా మరియు రాజకీయంగా అందిస్తున్న సహకారం, ప్రజలను కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలను గుర్తించి మస్తాన్ బాబు యాదవ్ ఈ బాధ్యత అప్పగించడం అభినందనీయమని డా. శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. యాదవులు కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటి వారని, చౌటుప్పల్ మండలంలో పార్టీకి యాదవ సామాజిక వర్గం అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆయన అన్నారు. పార్టీతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. మస్తాన్ బాబు యాదవ్ సింగిల్ విండో చైర్మన్ పదవి రావడం పట్ల యాదవ్ లాతరఫున అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు చినకని మల్లేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు నల్ల వెంకటేశం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గంగసానిబోయిన వెంకటేష్ యాదవ్, జాల మరయ్య యాదవ్, జాల మల్లేష్ యాదవ్ తదితర యాదవ నాయకులు పాల్గొని మస్తాన్ బాబు యాదవును ఘనంగా సన్మానించారు."ఐక్యత -- సామాజిక అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి" అని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు.

## ప్రత్యేక పూజలు మహా అన్నదానం

**అడ్డగూడూర్ సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య)** :గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా మండలంలోని చిర్రగూడూర్ గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలోని గణేశుని మండపంలో మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ చిత్తలూరు హనుమంతరావు, రాజకుమారి దంపతులు వారి కుమారుడు, కోడలు నూతన దంపతులు చిత్తలూరి సాయి వర్ధన్, రిషిత లు ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సర్పంచ్ ఫోరంలో అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ పాల్గొని మాట్లాడుతూ దైవ కార్యక్రమాలలో అన్నదానం చేయడం అంటే శివునికి నైవేద్యం సమర్పించినట్లేనని, దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, అన్నదానం కంటే మించిన దానం మరొకటి లేదని అన్నారు. అదేవిధంగా చిర్ర గూడూర్ స్టేజ్ వద్ద లైన్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు వల్లందాసు సైదయ్య, చౌగాని గోవర్ధన్ యాదగిరి,పూజ సామాగ్రి దాత చిత్తలూరి రవీందర్, చిత్తలూరు చైతన్య కుమార్, కోటి కంటి రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం గోపాల్, చిత్తలూరు లింగయ్య,పి. రాములు, లైన్స్ యూత్ సభ్యులు, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి రోటరీ క్లబ్ సేవా హస్తం

**రూ.50 వేల విలువైన 10 సిమెంట్ బెంచీల అందజేత**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 19 ,వార్త వేదిక సూర్య:** భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో 10 సిమెంట్ బెంచీలను విరాళంగా అందజేశారు. ఔషాపూర్‌లోని కేపాల్ బోన్స్ సెట్టింగ్ సెంటర్ అధినేత డా. ఏంపల్ల బుచ్చిరెడ్డి దాతృత్వంతో రూ.50 వేల విలువైన బెంచీలను సమకూర్చారు.రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పకీర్ కొండల్ రెడ్డి, కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బెంచీలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ డా. జయలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ రోగులు, వారి సహాయకులకు ఉపయోగపడేలా బెంచీలను అందించిన రోటరీ క్లబ్ సేవలను అభినందించారు. సమాజ సేవలో రోటరీ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కొమ్మిడి రవీందర్ రెడ్డి, కోశాధికారి కొంతం పద్మారెడ్డి, సభ్యులు గూడూరు అశోక్ రెడ్డి, ఎస్పీ ఉపేందర్ రావు, ఆసుపత్రి వైద్యులు డా. చంద్రశేఖర్, డా. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






# ఇఎల్.వి ఫౌండేషన్ భాస్కర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో మెగా జాబ్ మేళా

**- ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. భాస్కర్**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 వార్తా వేదిక సూర్య:**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మున్సిపల్ పరిది లక్కారంలోని వివిఆర్ గార్డెన్ లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డా:ఇరుగు దిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేళాకు 75కు పైగా కంపెనీలు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 3000 మంది అభ్యర్థులు హాజరవ్వగా .. 500 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. వివిధ ప్రైవేట్ సంస్థలు,కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈఎల్‌వీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఈఎల్‌వీ భాస్కర్ మాట్లాడుతూ.. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఈ ఎల్ వి భాస్కర్ టీం,తదితరులు,పాల్గొన్నారు.







## పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం అవసరం

**- బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్**

**రామన్నపేట, సెప్టెంబర్ 19 (వార్తా వేదిక సూర్య ):** పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ అన్నారు. శనివారం బోగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ--తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. పిల్లల చదువు, క్రమశిక్షణపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామంలోని ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్.ఎం. శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు పాఠశాలలో చేపడుతున్న చర్యలను వివరించారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు చూపించి, వారి విద్యాభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో ఐదో వార్డు సభ్యురాలు నేరటి మానస సురేష్‌యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పబ్బు జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ బత్తుల వసంత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రైతులు డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలి: ఏఈఓ మౌనిక

**యాదాద్రి భువనగిరి/ వార్త వేదిక సూర్య:-** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'డిజిటల్ క్రాప్ సర్వే'తో వ్యవసాయ రంగంలో మరింత పారదర్శకత రానుందని, ఈ సర్వేకు రైతులంతా సహకరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) దూడల మౌనిక పిలుపునిచ్చారు. మోటకొండూరు క్లస్టర్ పరిధిలో జరుగుతున్న సర్వేను శనివారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఈఓ మౌనిక మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు.రైతుల పొలాల వద్దకే నేరుగా వచ్చి, డిజిటల్ విధానంలో సాగు వివరాలను నమోదు చేస్తున్నాం. ఏ సర్వే నంబర్లో, ఎంత విస్తీర్ణంలో, ఏ పంట వేశారనే పూర్తి వివరాలను పారదర్శకంగా యాప్‌లో పొందుపరుస్తున్నాం" అని ఆమె వివరించారు.వ్యవసాయ రంగానికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారం ప్రభుత్వాల వద్ద ఉంటే.. భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, రాయితీలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం నేరుగా అర్హులైన రైతులకే అందుతాయి. అందుకోసమే ఈ సర్వే నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు.సర్వే కోసం వస్తున్న అధికారులకు రైతులు తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల పూర్తి సమాచారాన్ని అందించి సహకరించాలి. వాస్తవ వివరాలను నమోదు చేయించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలి" అని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దూడల మౌనికతో పాటు వాలంటీర్ ఎగ్గిడి రాజు తదితరులు పాల్గొని క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలించి పంటల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేశారు.



## గరుడ సిల్క్ వస్త్రాలయ ప్రారంభోత్సవానికి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానం



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 19 ,వార్త వేదిక సూర్య**

భువనగిరి పార్లమెంట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గరుడ సిల్క్ వస్త్రాలయ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యజమాని జక్కా రఘునందన్‌రెడ్డి ఎంపీని కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ జాలిగాం విగ్నేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్ తదితరులు పాల్గొన్నారు. నూతన షాపింగ్ మాల్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## పల్లెర్ల గ్రామంలో ఘనంగా 'పోషణ మాసం'

**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 19, (వార్త వేదిక సూర్య):**

ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ మాసం' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహార సేవలను ప్రతి కుటుంబం తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 3 నుండి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలను తల్లిదండ్రులు తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో 'పోషణ మాసం' ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ జి. వాణిశ్రీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. కృష్ణవేణి, వార్డు సభ్యురాలు పొడుగు భార్గవి సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు మేడి మాధవి, నాయిని అండాలు, కానుకట్ల మేఘలత, ఆశా కార్యకర్తలు పొడుగు చంద్రకళ, ఏలూరి కవితలతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎన్నికల తుది ఓటర్ల జాబితా విడుదల

**- ఈనెల 24 నామినేషన్ల ప్రక్రియ. ఉపసంహరణ 26 - ఎన్నికలు అక్టోబర్ 4 ఉదయం 8 గంటల నుండి 3 గంటల వరకు - ఫలితాలు అదే రోజు సాయంత్రం**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ),సెప్టెంబర్ 19 వార్తా వేదిక సూర్య :**యాదాద్రి భువనగిరి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం 19-09-2026న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి కె శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఖ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాలో మొత్తం 2035 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్: నామినేషన్ల దాఖలు: 24 సెప్టెంబర్ 2026, ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రతి నామినేషన్‌ను ఇద్దరు అర్హత కలిగిన సభ్యులు ప్రతిపాదించాలి/సమర్థించాలి.

నామినేషన్ల పరిశీలన (౹ాఎతీబ్ఱఅఎ): 25 సెప్టెంబర్ 2026, ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకునామినేషన్ల ఉపసంహరణ: 26 సెప్టెంబర్ 2026, ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరక పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ: 26 సెప్టెంబర్ 2026, మధ్యాహ్నం 3:00 గంటలకు ఎన్నికల తేదీ (అవసరమైతే): 4 అక్టోబర్ 2026, ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఓట్ల లెక్కింపు: 4 అక్టోబర్ 2026, సాయంత్రం 4:00 గంటల నుండి ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు అనంతరంఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యులకు ఓటింగ్ నిర్వహించి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి మరియు రాష్ట్ర పాలక మండలి సభ్యులు, కమిటీ సభ్యులను ఎన్నుకోనున్నట్లు ఎన్నికల అధికారి ఖ.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ముఖ్య సూచనలు: ఎన్నికల ప్రక్రియ జరిగే స్థలం: జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ×ఱూజ రూమ్ నెం.15 , యాదాద్రి భువనగిరి.2. తుది ఓటర్ల జాబితా: ఓటర్ల జాబితా కావాల్సిన వారు 20-09-2026 నుండి రూ.2,000/- చెల్లించి పొందవచ్చు.3. నామినేషన్ పత్రాల అందుబాటు: 23-09-2026 బుధవారం ఉదయం 10:00 గంటల నుండి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ×ఱూజ రూమ్ నెం.15 లో నామినేషన్ పత్రాలు అందుబాటులో ఉంటాయి.4. నామినేషన్లు: ప్రతి అభ్యర్థికి గరిష్ఠంగా రెండు నామినేషన్లు మాత్రమే ఆమోదించబడతాయి.5. సెక్యూరిటీ డిపాజిట్: నామినేషన్ పత్రంతో పాటు రూ.10,000/- నాన్-రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి అని ఎన్నికల అధికారి వివరించారు.

## హోటళ్లలో నాణ్యత, పరిశుభ్రత తప్పనిసరి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- సర్పంచ్ బీసు ధనలక్ష్మి గౌడ్**



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) గ్రామ పంచాయతీ పరిధిలోని హోటళ్ల నిర్వాహకులకు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి గౌడ్ ముఖ్య సూచనలు జారీ చేశారు. గ్రామంలోని ప్రతి హోటల్ నిర్వాహకుడు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆహార పదార్థాల తయారీలో నాణ్యత, పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హోటళ్లలో ఆహార పదార్థాల తయారీకి కేవలం నాణ్యమైన వంట నూనెను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వంటగది, ఉపయోగించే పాత్రలు, ఆహార పదార్థాలతో పాటు హోటల్ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ నిబంధనలను అతిక్రమించి, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పరిశుభ్రతను నిర్లక్ష్యం చేసే హోటళ్లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు హోటల్ యజమానులందరూ గ్రామ పంచాయతీకి పూర్తి స్థాయిలో సహకరించాలని ఆమె కోరారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

**- సర్పంచ్ రమాదేవి**



**తుంగతుర్తి, సెప్టెంబర్ 19 (వార్త వేదిక సూర్య):** అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న పోషకాలు ఉన్న ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ మధురమ్మ, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, అంగన్వాడీ టీచర్ మమత, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్కూల్ యజమాన్యం వారి ఆధ్వర్యంలో వినాయకుడికి ఘనంగా పూజలు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 19 వార్తా వేదిక సూర్య.** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు రాంనగర్ కాలనీ అభ్యుదయ వినాయకుని వద్ద మల్లికార్జున స్కూల్ టీచర్లు స్కూల్ పిల్లలు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించి మల్లికార్జున స్కూల్ వారి యజమాన్యం తరఫున పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్కూల్ యజమాన్యం మారపెల్లి.మల్లారెడ్డి స్కూలుకు ఉత్తమ ఉపాధ్యాయులు లక్ష్మిదేవి టీచర్ బాలగోని కవిత రజిత శృతి.అభ్యుదయ యూత్ అధ్యక్షులు చెవగొని వెంకటేష్ గౌడ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నాగరాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి వర్గాల జయరాం గౌడ్ చెరుకు శ్రీనివాస్ గౌడ్ తరుపునూరి రవి గౌడ్ ఉష్కాగుల వెంకటేష్ గౌడ్, తూర్పునూరి సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**